కర్నూలు । నంద్యాల
వార్త
13 ఆగస్టు, 2024 మంగళవారం పేజీలు 4

# దేశంలో టాప్ 5 రాష్ట్రాలతో పోటీపడేలా కొత్త పారిశ్రామికాభివృద్ధి విధానం ఉండాలి

- పాలసీ రూపకల్పనలో నీతి అయోగ్ అలోచనలు పరిగణలోకి తీసుకోవాలి
- 100 రోజుల్లో పారిశ్రామికాభివృద్ధికి చెందిన ముఖ్య పాలసీలు తీసుకురావాలి
- ఈనెల 16న పారిశ్రామిక వేత్తలతో సమావేశం
- పారిశ్రామికాభివృద్ధి విధానం 2024-29పై సిఎం చంద్రబాబు సమీక్ష



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 12, ప్రభాతవార్త:** పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి దేశంలో టాప్ 5 రాష్ట్రాలతో పోటిపడే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానం ఉండాలని ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధి కారులకు సూచించారు. నూతన పారిశ్రామిక విధానం రూపకల్పనలో నీతి అయోగ్ ఆలోచనలను కూడ పరిగణలోకి తీసుకోవాలని అధికారులను అదేశించారు. 15 శాతానికి పైగా వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా నూతన పాలసీ ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. త్వరలో అమలులోకి తేనున్న నూతన పారిశ్రామిక విధానాన్ని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులు సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వివరించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పరిశ్రమలకు సంబంధించి గతంలో ఏపీకి ఉన్న బ్రాండ్ ఇమేజ్ తిరిగి తీసుకువచ్చేందుకు కృషిచేయాలని అదేశించారు.

2లో

# రైతులకు జలగండం... మద్దిగుండం చెరువు రగడ..!

**- రెండు గ్రామాల రైతుల మధ్య తోపులాట - పెద్దలు మౌనం వీడాలి**





**మిడుతూరు, ఆగస్టు12, ప్రభాతవార్త;** రైతులకు జలగండంగా మారిన మద్దిగుండం చెరువు. రెండు గ్రామాల మధ్య సాగునీటి చిచ్చు రేగింది. కంతకాలంగ చెరువు సాగునీటి సమస్య రగులుతున్నా, నీటి వృథాను అరికట్టలేక చెరువులో సాగునీరు అడుగంటడంతో రైతుల మధ్య రగడం ఆరంభమయ్యింది. అయితే పెద్దలు మౌనం వీడితే సమస్య చప్పున చల్లారుతుంది. సమస్య తీరుతుంది. మరి పిల్లి మెడలో గంట కట్టేది ఎవరు. అయితే చెరువులో నీటి నిల్వ కోసం పొలం త్యాగం చేశాం. సాగునీరు వాడుకునే హక్కు మాకు ఉందని ఒక్క గ్రామం. ప్రభుత్వం మాకోసం చెరువు నిర్మించారని మరో గ్రామం, ఇలా చివరికి రైతులకు న్యాయం చేసి అధికారులు ఆ గట్టు గ్రామం వైపు ఉంటారా, ఈ గట్టు గ్రామం వైపు ఉంటారా చూడాలి. మిడుతూరు మండలంలో సోమవారం సాయంత్రం మద్దిగుండం చెరువు వద్ద జలకూరు, సుంకేసుల గ్రామాల మధ్య సాగునీటి వివాదంపై తోపులాట జరిగింది. కొంత ఉద్రిక్త పరిస్థితి కూడా నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల జలకనూరు గ్రామానికి చెందిన కొందరు రైతుల నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి సుంకేసుల గ్రామానికి చెందిన కొందరు రైతులు మద్దిగుండం చెరువు నుంచి నీటిని విద్యుత్ మోటార్ల ద్వారా పైపులు వేసి నీరు వాడుకుంటున్నారని, దీంతో తమకు సాగునీరు అందడంలేదని ఆ గ్రామానికి చెరువు నీరు వాడుకునే హక్కు లేదని వెంటనే సమస్య పరిష్కారానికై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. దీంతో జిల్లా కలెక్టర్ కార్లాయం నుంచి పై విషయం విచారించి నివేదిక పంపండి అని మండలస్థాయి అధికారులకు ఆదేశాలు అందాయి. దీంతో తహసీల్దార్ శ్రీనివాసులు, మైనర్ ఇరిగేషన్ ఏఈ మోహన్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ క్రాంతి కుమార్‌లు మద్దిగుండం చెరువుకు బయలుదేరారు. అప్పటికే అధిఆరుల రాక విషయం తెలుసుకున్న రెండు గ్రామాల రైతులు చెరువు వద్దకు చేరుకున్నారు. దీంతో అధికారులు విచారణ చేస్తుండగా రెండు గ్రామాల మధ్య మాటల యుద్ధం జరిగి ఒకరినొకరు తోసుకున్నారు. దీంతో పరిస్థితులు చేయి దాటిపోకుండా పోలీసులు జోక్యం చేసుకుని రైతులకు సర్ది చెప్పారు. చెరువు కింద 2800 ఎకరాలకు నీరు అందాలి కానీ చెరువులోకి వచ్చిన నీరు పంట కాలం వరకు కాకుండా ఈ యేడాది జూన్ నెలలో చెరువు నిండితే జూలై నెల కంతా చెరువు ఖాళీ అయిపోతుందన్నారు. దీంతో...

2లో

# రైతుల ఆశలు తుంగభద్ర గేట్‌లో.. కొట్టుకుపోయాయ్..!

**- తుంగభద్ర డ్యాం గేట్ తెగిపోవడంతో రైతుల ఆశలపై నీళ్లు...**
**- ఆందోళన చెందుతున్న రైతులు**



**హొలహర్వి, ఆగస్టు12, ప్రభాతవార్త;** ఈ యేడాది ముందస్తు వర్షాలు కురవడంతో తుంగభద్ర డ్యాంకు భారీగా నీరు వచ్చింది. డ్యాం పూర్తిస్థాయిలో నిండిపోయింది. డ్యాం దాదాపు 105 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దీంతో రైతులు ఎంతో సంబరపడ్డారు. ఎన్నో ఆశలతో రైతులు ఎల్ఎల్‌సీ కాలువ కింద రైతులు వరి, మిరప, పత్తి తదితర పంటలను వేలాది ఎకరాల్లో సాగుచేశారు. అయితే డ్యాంకు భారీగా నీరు రావడంతో నీటి ఉధృతి ఎక్కువ కావడంతో తుంగభద్ర డ్యాం 19వ గేట్ నీటి ఉధృతికి శనివారం రాత్రి కొట్టుకుపోయింది. దీంతో 60 టీఎంసీల నీరు వృథాగా పోతున్నాయి. గేటుకు మరమ్మతులు చేసేందుకు డ్యాం అధికారులు నీరు విడుదల చేసేందుకు అన్ని గేట్లు ఎత్తి దిగువ కాలువలకు వంకలకు నీరు విడుదల చేశారు. 61 టీఎంసీల నీరు బయటకు వెళ్లిపోతే తప్పా గేట్ మరమ్మతులు చేయడానికి రాదని డ్యాం అధికారులు చెబుతున్నారు. 60 టీఎంసీల నీరు వృథాగా పోతుండడంతో మున్ముందు పంటలకు సాగుఈనరు అందించడం కష్టమని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నో ఆశలతో పంటలు సాగుచేసిన రైతులాశలు అడిఆశల య్యాయి. గత మూడు రోజులుగా డ్యాం నుంచి దాదాపు 15 టీఎంసీల నీరు దిగువ కాలువలకు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. గేట్ మరమ్మతులు చేయడం కోసం 60 టీఎంసీల నీరు బయటకు విడుదల చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. గేట్ మరమ్మతు పనులు పూర్తి అయ్యేసరికి దాదాపు 15 రోజులు పడుతుందని అధికారులు చెబుతున్నారు. డ్యాంలో గేట్ కొట్టుకుపోవడం వల్ల 60 టీఎంసీల నీరు వృథా కావడంతో మిగిలిన 40 టీఎంసీల నీరు డ్యాంలో నిల్వ ఉంటుంది. 40 టీఎంసీల నీటిలో 30 టీఎంసీల నీరు తాగునీటి కోసం వాడుకోవాల్సి ఉంటుంది. మిగిలిన 10 టీఎంసీల నీరు పంటలకు సరిపోవని రైతులు చర్చించు కుంటున్నారు. వచ్చే నాలుగు నెలల్లో కనిష్టంగా వర్షాలు పడకపోతే డ్యాం నిండడం కష్టమని నిపుణులు చెబుతున్నారు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# రంగ.. రంగా..!

**: చంపినా పనులు అపమంటున్న దేవాలయ కమిటీ సభ్యులు**
**: వివాదాస్పదంగా మారుతున్న పాండురంగస్వామి దేవాలయ విస్తరణ**
**: నిర్మాణ పనులు నిలపాలన్న మున్సిపల్ కమిషనర్**

**నందికొట్కూరుటౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** పట్టణంలోని మద్దూరు సుబ్బారెడ్డి నగర్‌లో చేపట్టిన శ్రీశ్రీ రుక్మిణి పాండురంగస్వామి దేవాలయ విస్తరణ నిర్మాణ పనులు చిలికి చిలికి గాలివానలా మారి చివరకు వివాదాస్పదంగా మారుతూ ఎపుడు ఏమి జరుగుతుందోననే పరిస్థితి వరకు చేరుకున్నాయి. ఒకప్పుడు ఎందుకూ పనికి రాని అ స్థలం నేడు వ్యాపార సముదాయాలకు అను గుణంగా మారడం, అందులోనూ పట్టణ నడి బొడ్డున ఈ స్థలం ఉండడంతో నేడు అందరి దృష్టి ఈ స్థలంపై పడింది. గతంలో నందికొట్కూరు గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు ఈ స్థలంలో....





2లో

**ఈ స్థలం మాది.. దేవాలయ విస్తరణ చేపడుతామని ఒక వర్గం, ఈ స్థలాన్నే నమ్ముకుని బతుకుతున్న చిరు వ్యాపారుల కడుపు ఎలా కొడతా రంటూ వారికి మద్దతుగా ప్రజా సంఘాలు, ఈ స్థలం మొత్తం మున్సిపాలిటీదేనంటున్న పురపాలక శాఖ అధికారులు.. ఎవరికి వారు ఈ స్థలంపై హక్కు కోసం పావులు కదుపుతున్న నేపథ్యానికి రాజకీయ అండ తోడు కావడంతో సమస్య హీటెక్కింది.. వివరాల్లోకి వెళ్తే..**

## అధికారులు చిత్తశుద్ధితో పని చేయండి

**: పిజిఆర్‌యస్‌కు 153 దరఖాస్తులు**



**నంద్యాల, అగస్టు 12,ప్రభాతవార్తప్రతినిధి** ంప్రజా సమస్యల పరిస్కారములో అదికారులు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదేశించారు. సోమవారము కలెక్టరేట్‌ని సెంటినరీ హాల్లో ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమంనిర్వమించారు. ఇందులో ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు ఈ కార్యక్రమం కలెక్టరులో పాటు జేసి విష్ణుచరణ్,డిఆర్ఓ పద్మజ పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం ఉదయంయ 9.30నిమిషాలకు ప్రజా సమస్యల పరిస్కార వేదికను హాజరైన ప్రజల నుండి వినతులు స్వీకరించాలని అదేశించిందని ఈ మేరకు జిల్లా అదికారులందరూ 9.30నిమిషాలకు హాజరు కావాలని అదేశించారు. సోమవారము అదికారులకు ఎలాంటి సెలవులు మంజూరు చేయబడవన్నారు. ప్రజా సమస్యలు నిర్ణీత గడువులోగా పరిస్కరించక పోవడము వల్లె గ్రామ మండల నియోజక వర్గ, డివిజన్ జిల్లా స్థాయి దాటి అమరావతికి వెల్లి గ్రీవెన్సులో ఇస్తున్నారన్నారు. ప్రజల నుండి వచ్చిన పిర్యాదులు చూసుకోలు నుంద బిజీగా అదతికారులు విజన్ లేకుండా వృదా నివేదికలు పంపుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిస్కార వేదికలో బాంగా పాణ్యం మండలంలో మద్దూరు గ్రామ వాస్తవ్యుడు వెంకట సుబ్బయ్యయ 2014లో ప్రాదమిక అరోగ్య కేంద్రంలో కంటింజెంట్ వర్కర్‌గా విదుఎలు నిర్వర్థించేవాడని 2019లో నాకు తెలియకుండనే సరైన కారణాలు తెలపకుండా నన్ను విదుల నుండి తొలగిం చారని తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టరును కోరారు.ఈ కార్యక్రమంలో 153 మంది అర్జిదారులు దరకాస్తులు పెట్టుకున్నారు.

## రైతుల సంతోషమే.. చంద్రబాబు సంతోషం

**: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**నందికొట్కూరుటౌన్, అగస్టు 12, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషమని, రైతు కుటుంబాల్లో సంతోషం నింపేందుకు సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలా కృషి చేస్తున్నాడని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. నందికొట్కూరు మండలంలోని మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి హంద్రినీవాకు సోమవారం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య నీటిని విడుదల చేశారు. ప్రత్యేక పూజల అనంతరం ఐదు పంపుల ద్వారా సుమారు 1500 క్యూసెక్కుల నీటిని హంద్రినీవా ప్రధాన కాలువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా గిత్తా జయసూర్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఉండే రైతన్నలకు సాగునీరు అందించేందుకు ఒక్క తెలుగుదేశం పార్టీనే కృషి చేస్తుందన్నారు. గత వైసీపీ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రాజెక్టులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇదే నియోజకవర్గంలో ఉన్న అలగనూరు రిజర్వాయర్‌కు మరమ్మతులకు కూడా వైసీపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదన్నారు. అయితే తమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టుల బాట పట్టారన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో కనుచూపు మేర నీరు ఉన్నా అవి స్థానిక రైతాంగానికి ఎక్కువగా వాడుకునే అవకాశం లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి ఇక్కడి నీరు ఈ ప్రాంత రైతాంగానికి కూడా ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. జలవనరుల శాఖ ఈఈ సురేష్‌రెడ్డి, డిఈ చిన్నయ్య, ఏఈఈ మహేంద్రారెడ్డి, డిఈ శాలిని, జెఈలు ఉదయశ్రీ, సరిత, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పక్కాగా పరిష్కరించాలి

**: నిర్లక్ష్యం చేస్తే అధికారులపై చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన వినతులు రీ ఓపెన్ కాకుండా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.??ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి ఆన్లైన్ ద్వారా వచ్చిన వినతులను గంటకోసారి ఓపెన్ చేసి చూసి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని శాఖల అధికారులు వచ్చిన వినతులను ఓపెన్ చేసి చూడడం కూడా చేయలేదన్నారు... సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు సంబంధించి 3, ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించి 3, సివిల్ సప్లైస్ కు సంబంధించి 3, సహకార శాఖకు సంబంధించి 3, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కు సంబంధించి 3, కాలుష్య నియంత్రణ మండలికి సంబంధించి 2, మున్సిపాలిటీ (లక్ష్మీపురం-2) కు సంబంధించి 2, గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి 2 దరఖాస్తులను ఇంత వరకు సంబంధిత శాఖల అధికారులు (ృబి బినీ లత్తిలి) ఓపెన్ చేసి చూడలేదన్నారు..ఫిర్యాదుల పరిష్కారాన్ని అధికారులు సీరియస్ గా తీసుకోవాలన్నారు.. లేకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. చూడని వాటిని ఓపెన్ చేసి సాయంత్రం లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... అదే విధంగా ఎట్ టు వ్యూ, బియాండ్ ఎస్ఎల్ఎ, రీఓపెన్ అర్జీల పై సమీక్షిస్థామని, రీఓపెన్ అర్జీల పై సంబంధిత అధికారులు కారణాలు తెలపాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు..గడువు లోపు వినతులను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఆర్డీవో కార్యాలయాలు, పౌరసరఫరాల శాఖలో గడువు దాటిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. రీఓపెన్ కేసులకు సంబంధించి ల్యాండ్ సర్వే శాఖలో ఒక దరఖాస్తు, డిపిఓ కు సంబంధించి 3 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని అందుకు తగిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరయ్యే అధికారులు ముందుగా ప్రతి శనివారం పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులు ఓపెన్ చేసి చూశారా లేదా ? చేసి ఉంటే దరఖాస్తును పరిష్కరించారా లేదా ? రీఓపెన్ ఏమైనా అయ్యిందా అని పూర్తి స్థాయిలో సమీక్షించుకొని కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె.మధుసూదన్ రావు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో శాంతినికేతన్ స్కూల్లో పెచ్చులూడి 15మంది విద్యార్థినాలకు గాయాలు

- అందోళనలో తల్లిదండ్రులు
- ప్రవేటు అసుపత్రిలో వైద్యం
- శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం





**నంద్యాల, అగస్టు 12, ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల పట్టణంలోని సంజీవ నగరు ఏరియాలోఉన్న శాంతినికేతన స్కూల్లో పైపెచ్చులూడి 15 మంది విద్యార్తులకు గాయాలు అయ్యాయి. దీనితో యాజమాణ్యము హుటా హుటిన గాయపడిన వారందరిని ఒక ప్రవేటు అసుపత్రికి తరలించి వైద్యము చేయించారు. సోమవారము ఉదయదం పాఠశాల ప్రారంభము కాగనే ప్రతి రోజు మాదిరిగనే విద్యార్తులుతరగతి గదులోకి కూర్చోవడము జరిగింది.దీనితో 7వ తరగతి సంకల్ప గదిలో పై బాగము నుండి పెచ్చులూడి విద్యార్తుల మీద ఒక్క సారిగా పడటముతో 15మంది గాయాల పాలు అయ్యారు ఇందులో 4గురికి తీ వ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలిసిన వెంటను తల్లిదండ్రులు ఒక్క సారిగా లబోదిబో అంటు స్కూలె వద్దకు చేరుకున్నారు.అక్కడ స్కూలు యాజామాన్యము నకు విద్యార్థులుఎ తల్లిదండ్రులకువాదోపవాదాలు జరిగాయి. దీనితో చాలా మంది తల్లిదండ్రు తమ పిల్లలను అసుపత్రికి అలాగే కొందరు ఇంటికి తీసుకుని వెల్లారు. అయితే యాజమాణ్యము గాయాల పాలు అయిన వారందరిని అసుపత్రిలో చేర్పించా వైద్యము చేయించారు. విషయం తెలిసిన వెంటనే యంఈఓ బ్రహ్మంనాయక్ స్కూలు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ స్కూలు యాజమాన్యంపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే విషయం తెలియగనే మంత్రి ఫరూక్ కుమారుడు అసుపత్రికి చేరుకుని విద్యార్థులకు ఓదార్చారు. అలాగే యంపి బైరెడ్డి శబరి విదా ్యర్తులకు మెరుగైన వైద ్యం చేయించాలని ప్రకటన జారీ చేశారు.

## ఎయిడ్స్‌పై ప్రచారం విజయవంతం చేయండి - కలెక్టర్

**కర్నూలు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** జిల్లాలో హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సునయన ఆడిటోరియంలో హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను (గోడ పత్రికలను) జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రచార కార్యక్రమం అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా దేశ వ్యాప్తంగా ఆగష్టు 12 వ తారీఖున ప్రారంభిస్తున్నారన్నారు. 8 వారాల పాటు నిర్వహించే ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా యువత, మహిళలతో పాటుగా, హెచ్.ఐ.వి సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉన్న ఇతర గ్రూపుల వారికి హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ మరియు సుఖవ్యాధులు సంక్రమించే మార్గాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, అందుబాటులో ఉన్న వైద్య సేవలు, పరీక్షా మరియు చికిత్సా కేంద్రాలు వంటి వివరాలు తెలియచేయటం జరుగుతుందని తెలిపారు. హెచ్.ఐ.వి. సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్నా దగ్గర లోని హెచ్.ఐ.వి. కౌన్సెలింగ్ మరియు పరీక్షా (ఎఅగిఅ) కేంద్రంలో సంప్రదించాలని లేదా జాతీయ ఎయిడ్స్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వారిని ఆదరించాలని, వారిపట్ల ఎటువంటి వివక్ష చూపరాదని, హెచ్.ఐ.వి. ఉందన్న కారణంతో వ్యక్తుల పట్ల వివక్ష చూపటం హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ చట్టం - 2017 ప్రకారం శిక్షార్హమైన నేరమని తెలియచేసారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మహిళా, శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, విద్యా శాఖ, గ్రామ, సచివాలయ శాఖ సహకారం అందించాలన్నారు.ఈసందర్భంగా ఈ ప్రచార కార్యక్రమానికి సంబంధించిన వివరాలను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (ఈంఅ) డాక్టర్ భాస్కర్ కలెక్టర్‌కు వివరించారు.

## నంద్యాల ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

**- పలు సమస్యలపై తక్షణ పరిష్కారానికి సిబ్బందికి అదేశాలు**
**- మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల, ఆగష్టు 12, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల్లో... కష్టాల్లో ఉన్నామంటే చాలు...క్షణం అలోచించకుండా ప్రజాసమస్యలను పరిష్కరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల స్థానిక టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు " మన ఊరు మన బాధ్యత"కు నంద్యాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తుల తక్షణ పరిష్కారానికి సిబ్బందికి మంత్రి అదేశాలు జారీచేశారు. దీంతో తమ కష్టాలు విన్నవించుకునేందుకు " మన ఊరు మన్య బాధ్యత"కు వచ్చిన ప్రజలు హార్షం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర ్బంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా టిడిపి అండగా ఉంటుందని అంతేకాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలుచేస్తామని మంత్రి తెలిపారు. అనంతరం కార్యాలయానికి విచ్చేసిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను విని తక్షణమే అధికారులకు అదేశాలు జారీచేశారు. కార్యాలయానికి వచ ్చన ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని సంతోషంతో మంత్రి ఫరూక్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చట్టపరంగా న్యాయం - ఎస్పీ

**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 115 ఫిర్యాదులు**



**కర్నూలు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాల యంలో జి.బిందుమాధవ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 115 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ... 1)ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన గిడ్డయ్య అనే వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 1 లక్ష 50 వేలు తీసుకొని మోసం చేశాడని, డబ్బులు అడిగితే ఇస్తానని చెప్పి , ప్రామిసరి నోటు రాసి ఇచ్చి మోసం చేస్తున్నాడని కర్నూలు , ప్రకాష్ నగర్ కు చెందిన ప్రకాష్ ఫిర్యాదు చేశారు. 2)నా కుమారుడు బువన్ కుమార్, కోడలు జ్యోతి నన్ను దుర్భాషలాడుతూ , వికలాంగుడైన తన తమ్ముడి ని కొడుతూ, అతని ఆస్తి కూడా తీసుకోవాలని, మమ్మల్ని మానసికంగా ప్రతి రోజు ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు, జనార్దన్ నగర్ కు చెందిన లక్ష్మీ దేవి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు శివశంకర్, హాజీవలి పాల్గొన్నారు.

# రంగ.. రంగా..!

(మొదటి పేజీ తరువాయి ) :

పాండు రంగ స్వామి దేవాలయం నిర్మాణానికి ఒక వర్గం వారికి ఈ స్థలం కేటాయించారని, అయితే వారు కాలక్రమంలో దేవాలయం నిర్మించినా అక్కడ ఇంకా సుమారు 20 సెంట్ల స్థలం వృథాగా ఉందని, తమకు కేటాయించిన స్థలంలో నేడు దేవాలయ కమిటీ సభ్యులు దుకాణా సముదాయం కట్టేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే ఇంత కాలం ఖాళీగా ఉన్న ఇదే స్థలంలో చాలా రోజులుగా చాలామంది కార్మికులు చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకుని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ చిరు దుకాణాల వారు ఇంత కాలం మున్సిపాలిటీకి పన్ను కడుతున్నామని చెబుతున్నారు. తమ దేవాలయానికి సంబంధించిన స్థలంలో వేసిన దుకాణాలను తొలగింపజేసి దేవాలయ విస్తరణ పనులకు భూమి పూజ చేయాలని దేవాలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డిని సంప్రదించడంతో బైరెడ్డి ఆదివారం అక్కడికి చేరుకుని భూమిపూజ చేసే సమయంలో ప్రజాసంఘాల నాయకులు అభ్యంతరం చెప్పడం జరిగింది. ఎన్నో యేళ్ల నుంచి ఈ స్థలంలో ఉంటూ మున్సిపాలిటీకి పన్ను కడుతున్న కార్మికులను ఖాళీ చేయించి వారి కడుపులు కొట్టడం భావ్యం కాదని ఒకవైపు ప్రజాసంఘాల నాయకులు తమ పోరాటాన్ని ఉధృతం చేస్తుండడం, మరోవైపు ఎవరు వచ్చినా, ఎంతటి వారు వచ్చినా తమకు కేటాయించిన స్థలంలోనే దేవాలయ విస్తరణ పనులు చేపడతామని సోమవారం దేవాలయ కమిటీ సభ్యులు భీష్మించుకోవడంతో అక్కడ ఎపుడు ఏమి జరుగుతుందోననే భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. కాగా మున్సిపల్ కమిషనర్ సుధాకరరెడ్డి సోమవారం సంఘటనా స్థలం వద్దకు చేరుకుని దేవాలయం నిర్మించిన స్థలంతో పాటు ఖాళీగా ఉన్న స్థలం మొత్తం మున్సిపాలిటీదేనని, ప్రస్తుతానికి నిర్మాణ పనులు అపాలంటూ దేవాలయ కమిటీ సభ్యులకు సూచించారు. నందికొట్కూరు గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడే ఈ స్థలం తమకు కేటాయించారని, పనులు నిలిపే ప్రసక్తే లేదని కమిటీ సభ్యులు కమిషనర్ ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పనులు నిలుపుదల చేయాలని కమిషనర్ చెప్పి అక్కడ నుంచి వెళ్లిపోయినా దేవాలయ కమిటీ సభ్యులు మాత్రం తమను చంపినా పనులు ఆపేది లేదంటూ, నిర్మాణ పనులను యథాతథంగా నిరాటంకంగా జరిపించారు. కాగా దేవాలయ అవరణలో సోమవారం సాయంత్రం విశ్వహిందూ పరిషత్ నాయకులు, జై భజరంగ్‌దళ్ నాయకులు దేవాలయ అస్తులను రక్షించుకోవాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. మరోవైపు చిరు కార్మికులకు అండగా నిలవాలని ప్రజాసంఘాల నాయకులు రాష్ట్ర నాయకులతో చర్చలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ దేవాలయ నిర్మాణం ఎటువైపునకు దారి తీస్తుందోనని పట్టణ వాసులు చర్చించుకుంటున్నారు.

## దేశంలో టాప్ 5 రాష్ట్రాలతో పోటీపడేలా కొత్త పారిశ్రామికాభివృద్ధి విధానం ఉండాలి

(మొదటి పేజీ తరువాయి ) :

2014-19 కాలంలో ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు సంబందించి ప్రభుత్వం కల్పించే వివిధ రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పన, ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాల్లో దేశంలో మొదటిస్థానంలో ఉండేవారమని మళ్లీ అలాంటి పరిస్థితులు కల్పించి పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వంపై ఒక నమ్మకం కలిగే రీతిలో నూతన పారిశ్రామిక విధానం రూపకల్పన చేయాలని అధికారులకు అదేశించారు. దేశంలో ఏ రాష్ట్రానికి లేని రీతిలో 10 ఓడరేవులు, 10 విమానాశ్రయాలు, మెరుగైన రోడ్డు, రవాణా సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి ఇవి ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భారతదేశానికి కొత్తగా ఏ పరిశ్రమ వచ్చినా దానాని ఏపీకి తీసుకువచ్చేవిధంగా మనమందరం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో కర్నాటకకు వెళ్లిపోయిన హీరో మోటార్స్, తెలంగాణకు వెళ్లిపోయిన ఆపోలో టైర్స్ వంటి సంస్థలను ఏపీకి తీసుకువచ్చామని సిఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఈనెల 16న పారిశ్రామిక వేత్తలతో సమావేశం కానున్నామని అదేవిధంగా ఈనెల 23న మళ్లీ నూతన పారిశ్రామిక విధానంపై మరోసారి సమావేశమై చర్చిద్దామని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. ఈసమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధిశాఖ మంత్రి టీజీ భరత్, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలశాఖ కార్యదర్శి డా.ఎన్ యువరాజ్, సిఎం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు జలగండం... మద్దిగుండం చెరువు రగడ..!

(మొదటి పేజీ తరువాయి ) :

తమపంట పొలాలకు పూర్తిస్థాయిలో నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని వాపోతున్నారు. దీనికి కారణం సుంకేసుల గ్రామానికి చెందిన కొందరు రైతులు చెరువుకు మోటార్లువేసి పైపులు ద్వారా నీరు వాడుకోవడం వల్లే అదనంగా నీరు వారు పంట పొలాలకు వాడుకోవడం వల్ల తాము నష్టపోతున్నామని జలకనూరు గ్రామస్తులు అంటున్నారు. కాగా మద్దిగుండం చెరువు నిర్మాణానికి అవసరమైన పొలం అంతా తమ గ్రామానికి చెందిందని సుంకేసుల గ్రామస్తులు అంటున్నారు. తాము తమ పంట పొలాలకు సాగునీరు తీసుకునే హక్కు మాకు ఉందని కళ్లెదుట తామెచ్చిన పొలాల్లో సాగునీరు ఉంటే తమ పొలాలకు వాడుకుంటామని రైతులు అంటున్నారు. సాగునీటి వృథా తమ వల్ల కావడంలేదని చెరువు తూము అనవసరంగా పైకి ఎత్తడం, కాలువలకు అవసరంలేకున్నా రంధ్రాలు ఏర్పాటు చేసి జలకనూరు గ్రామస్తులు సాగునీటి వృథాను చేస్తున్నారని సుంకేసుల గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇలా రెండు గ్రామస్తుల వాదనను అధికారులు విన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వెంటనే చర్యలు తీసుకుంటే చివరి దశకు వచ్చిన పంటలు చేతికి రాకుండా రైతులు నష్టపోతారని, అలాగే చెరువుకు మోటార్లు వేసిన రైతులకు సమగ్ర సమాచారం కోసం వెంటనే నోటీసులు ఇస్తామన్నారు. అలాగే కాలువల ద్వారా రైతులు సాగునీటిని తమ పొలాలకు వాడుకోవచ్చని కూడా అధికారులు అంటున్నారు. ఏదేమైనా వెంటనే చర్యలు తీసుకుంటే రైతులు నష్టపోతారని నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి విచారించి ఒక నిర్ణయం తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఇది ఇలా ఉండగా మద్దిగుండం చెరువుకు తూముల సమస్య పట్టి పీడిస్తుంది. ఈ సమస్య రైతులకు గుదిబండగా మారింది. చెరువుకు ఉన్న తూములో పైకి ఎత్తితే దిగవు, దించినా తూములో పైకి ఎక్కవు. ఇది ప్రతి యేడాది జరుగుతున్న తంతే. వర్షాలు వచ్చి చెరువు నిండుతున్నా తూముల సమస్య నీరు అంతా వృథాగా పోతుంది. కారణాలు ఏవైనా ఇందువల్ల పంట పొలాలకు అందాల్సిన నీరు నెలకు మాత్రమే అందుతుంది. కనుక ప్రజాప్రతినిధులు, అధికారులు ముందుగా ముఖ్యంగా రైతుల మధ్య నెలకొన్న సమస్య కొంతలో కొంత తీరాలంటే తూములసమస్య పరిష్కారం కోసం ప్రయత్నించాలి. ఎప్పుడైతే తూములసమస్య పరిష్కారమయ్యిందో రైతుల మధ్య గొడవ చల్లారినట్లే. లేదంటే రెండు గ్రామాల మధ్య సాగునీటి సమస్య, సాగునీటి వృథా సమస్య నిరంతరం రగులుతూనే ఉంటుంది.

## రసాయ ఎరువులకంటే సేంద్రీయమే మిన్న



**కోవెలకుంట్ల, అగస్టు 12ప్రభాతవార్త**

రైతు పంటల సాగుకు అదిక మోతాదులో రసాయక ఎరువుల వాడటముతో దిగుబడులు తగ్గిపోతున్నాయని రసాయనము కంటే సేంద్రీయ ఎరువలే మిన్న అంటు నవబారత్ ంపెనీ ఫీల్డుఅఫీసరు సుదర్శనాచారి చెప్పారు. సోమవారము సేంద్రీయ ఎరువుల వాడకముపై కోవెలకుంట్ల గుండుపాపల, కలుగొట్ల, జోలదోరాశి,ముదిగేడు, అల్వకొండ గ్రామల్లో రైతులకు సేంద్రీయ ఎరువుల వాడకముపై అవగాహణ కల్పించారు. ఈసందర్బముగా ర్యాలీ నిర్వహించారు. ఇందులో ఫీల్డు అఫీసరు సుదర్శణాచారి మాట్లాడుతూ రైతులు పంటల సాగుకోసం విస్తారంగా రసాయన ఎరువులు వాడటముతో భూమిలో పోషక వివులువలు పూర్తింగా దగ్గుతున్నాయని చెప్పారు. దీనికి దిగుబడుగులు కూడ అంతంత మాత్రమే వస్తున్నాయని చెప్పారు.అందుకే రైతులు రసాయన ఎరువులకు స్వప్తి చెప్పి సేంద్రీయముపై దృష్టి పెట్టాలని పిలవు నిచా ్చరు. రైతుల కోసం నవబారత్ ఫెట్టిలేజరు ్స జీవన ఎరువుల రూపములో సేంద్రాయ ఎరవులను అందిస్తున్నది చెప్పారు. ఈ సేం ద్రీయ ఎరువులు వాడకముతో భూమిలో ఉన్న మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవునలు అబివృద్ధి చేసి మొక్కలకు కావల్సిన పోషకాలను అందించి మొక్కల్లో వ్యాది నిరోదక శక్తిని పెంచుతాయని చెప్పారు. నవబారత్ ఫెట్టిలేజర్సు 20సంవత్సరాల నుండి రైతుల శ్రేయస్సు కోసం శ్రమిస్తున్నది చెప్పారు. కావున రైతులు రసాయనిక ఎరువలకు స్వప్తిపలికి సేంద్రీయాన్ని స్వాగతించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కృష్ణమూర్తుఉ, సురేష్,డి.మస్తాన్‌వలి మరియు గ్రామా రైతులు పాల్గొన్నారు.

## పంచాతీయ అబివృద్ధికి అందరము శ్రమిద్దాం-యంపిడిఓ

**కోవెలకుంట్ల, అగస్టు 12,ప్రభాతవార్త**

పంచాయితీల అబివృది ్ద కోసం మీరు, మేము అందరము కలిసి శ్రమిద్దామని యంపిడిఓ సయ్యద్ఉన్నీసా కోరారు. సోమవారము మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ అబివృది ప్రణాళికలపై యంపిడిఓ సయ్యద్ఉన్నాసా అద్యక్షతన సర్పంచులకు, పంచాయితీ కార్యదర్శులకు మూడురోజుల శిక్షణా కార్యక్రమము ప్రారంబించారు. ఈసందర్బముగా యంపిడిఓ మాట్లాడుతూ గ్రామ పంచాయితీలు అబివృద్ధి అనేది అగ్రామ మొదటి పౌరుడి మీద అదారపడి ఉందని చెప్పారు. అందుకు అయా గ్రామాల కార్యదర్శులకు సర్పంచులు సహకారము అందిస్తే పల్లెుఉ ప్రగతి బాటలో పయనిస్తాయని చెప్పారు. కావును పంచాయితీ కార్యదర్శులు, సర్పంచుల కోఅర్డినేషన్‌తో పంచాయితీలను ప్రగతి మార్గంలో నడిపిద్దాంని అమె పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో ఈఓపిర్డి రాదాకరెడ్డి,కార్యదర్శులు , సర్పంచులు పాల్గొన్నారు.

## పశువుల కాపరిపై ఫారెస్టు బీట్ అధికారి దాడి

**కొత్తపల్లి, ఆగష్టు 12, ప్రభాతవార్తః** నల్లమల్ల ఫారెస్టులోకి ఆవులను మేపేందుకు వెళ్లిన పశువుల కాపరి జంగాల చంద్రయ్యపై ఫారెస్టు బీట్ అధికారి దాడిచేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. కొత్తపల్లి మండలంలోని ముసలమడుగు గ్రామంలో ఆవులు మేపుకుంటూ జీవనం సాగిస్తున్న జంగాల చంద్రయ్య రోజులాగే నల్లమల్ల ఫారెస్టులోఉన్న దోవ గార్లదినె ్న పరిసర ప్రాంతాల్లో ఆవులు మేపుతుండగా ఫారెస్ట్ బీట్ అధికారి పాములేటి ప్రొటక్షన్ వాచర్లతో కలిసి ఆవులను ఎలా మేపుతునా ్నవు అని కాళ్లు, చేతులు, తోడలమీద దాడిచేశారని కన్నీరు పెట్టుకున్నారు. శివారులోని కృష్ణానది నీరు కనుచూపు మేరలో ఉండడంతో ఆవులను మేపేందుకు అవకాశం లేక అడవిలోకి ఆవులను మేపేందుకు ప్రతి సంవత ్సరం రూ.15 వేల నగదు ఫారెస్టు అధికారులకు ఇవ్వడం జరిగిందన్నారు. అయినా సంబంధిత ఫారెస్టు బీట్ అధికారి తీవ్ర పదజాలం ఉపయోగించి కర్ర తీసుకొని యజమానిని కొట్టడంతో రక్తపు గాయాలతో అడవి నుంచి గ్రామంలోకి వచ్చారు. విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు జరిగిన సంఘటన వివరించారు.

## సీడ్స్ దుఖాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు



**కోడుమూరు,ఆగష్టు 12, ప్రభాతవార్త ః** మండల కేంద్రమైన కోడుమూరులోని శ్రీవెంకటేశ్వర,బాబా సీడ్స్ దుఖాణాలను సోమవారం వ్యవసాయ అధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆ దుఖాణాల్లో ఐదు రకాల విత్తన నమూనాలను సేకరించి వాటిని నాణ్యత ప్రమాణాల పరీక్షించేందుకు రీజనల్ కోడింగ్ సెంటర్ తిరుపతికి పంపినట్లు కోడుమూరు వ్యవసాయ అధికారి రవిప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పంటలను సాగు చేసుకున్న రైతులు పంటల సశ్యరక్షణలపై అధికారుల సూచనల మేరకు క్రిమీ సంహారక మందులను వాడాలని, అంతే గాక ఎరువుల వాడకాలను పరిమితంగా వేసుకోవాలని సూచించారు. అలాగే సీడ్స్,పెస్టీ సైడ్స్,ఎరువుల డీలర్లు రైతులకు విక్రయించే వాటికి బిల్లులు ఇవ్వాలని సూచించారు. దుఖాణాల్లో ప్రభుత్వ అనుమతి పొందిన మందులనే విక్రయించాలనిన్నారు. కాగా ప్రస్తుతం మండలంలోని ఆయా గ్రామాలల్లో రైతులు సాగు చేసిన పంటల నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అందుకే ప్రతి ఒక రైతు పంటల నమోదు చేయించుకోవాలని సూచించారు.

## నూతన తాహశీల్దార్‌ను కలిసిన నగర పంచాయితీ పాలక వర్గం

గూడూరు,ఆగష్టు 12, ప్రభాతవార్త ః గూడూరు మండల తాహశీల్దార్‌గా రామాంజినేయులు బదిలీపై వచ్చిన తాహశీల్దార్‌ను సోమవారం నగర పంచాయితీ పాలక వర్గం కలిసింది. ఈ మేరకు నగర పంచాయితీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్లు అస్లాం,లక్ష్మన్నలు తాహశీల్దార్‌కు పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ కౌన్సిలర్లు కిశోర్,మాజీ కెడిసిసి డైరెక్టర్లు సత్యాలు,పత్తిరంగడు,మునగాల సర్పంచ్ రామాంజినేయులు,చికెన్ వలి,కొండిగేరి గిడ్డయ్య,టక్కు మధు,సింగర్ షీలా,పాముల రవి,బుజుబు ప్రభాకర్,దుబాయ్ శ్రీను,సమీర్,రత్నం పాముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు



**బండిఆత్మకూరు, ఆగష్టు 12, ప్రభాతవార్తః** మండలంలోని ఎంపీడిఓ కార్యాలయంలో సోమవారం సర్పంచ్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు గ్రామాల అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి వాసుదేవగుప్త నిర్వహించారు. ఈసందర్బంగా ఎంపీడిఓ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రణాలికలు రూపొందించుకొని సమిష్టి కృషిచేయాలని సర్పంచ్‌లను, కార్యదర్శులను కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, చెత్త సంపద కేంద్రాల నిర్వహణకు పక్కా ప్రణాళికలు రూపొందించుకొని గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీలు వెంకటరాముడు, చౌడయ్య, లక్ష్మీదేవి, సర్పంచ్‌లు లింగారెడ్డి, సంధ్యారాణి, రామచంద్రుడు, షబ్బిర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యేకు వినతి



**వెలుగోడు, ఆగష్టు 12, ప్రభాతవార్తః** ప్రాథమిక విద్యారంగానికి గొడ్డలిపెట్టుగా మారిన 117 జీఓను రద్దుచేసి ప్రాథమిక పాఠశాలలను కాపాడాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి వెలుగోడు మండలశాఖ తరుపున వినతిపత్రం ఇవ్వడం జరిగింది. 1 నుంచి 5 తరగతి వరకు ఒకేచోట ఉండాలని కోరడమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్ అమలు చేయాలని విద్యార్థి తనకు నచ్చిన మీడియంలో చదువుకునే వెసులుబాటు కల్పించాలని కోరడమైంది. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు తగ్గించి, నాణ్యత ప్రమాణాలు పెంచడానికి తోడ్పాడాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న పనిసర్దుబాటు ప్రక్రియ 53 జిఓ ప్రకారంగా చేయాలని కోరారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, రాష్ట్ర కౌన్సిలర్ నాగస్వామి నాయక్, సీనియర్ నాయకులు రామకృష్ణ, సుబ్రమణ్యం, రఫీ, మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు జాకీర్ వుశేన్, శ్రీనివాసులు, పక్కీర్ అహమ్మద్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించిన డ్రైవర్‌పై కేసు నమోదు



**ప్యాపిలి ఆగస్టు12(ప్రభాతవార్త):** మద్యం సేవించి లారీని నడుపుతున్న డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎంవిఐ క్రాంతికుమార్ తెలిపారు. సాధారణ తనిఖీలలో భాగంగా సోమవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు టాక్స్ చెల్లించని పలు వాహనాలను, పిట్‌నెస్ లేకుండ, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండ నడుపుతున్న వాహనాలను, ఇన్‌రెన్స్ లేకుండ తిరుగుతున్న ట్రాక్టరు, టాటా మాజిక్ ఆటోలు, హెవీగూడ్స్ వాహనాలను సీజ్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఏడు వాహనాలకు సంబంధించి రూ1,61,390లను జరిమానను విధించినట్లు వివరించారు. నిబంధనలు ఉల్లఘించే వాహనదారులపై జరిమానాతో పాటు కేసులను నమోదు చేస్తామన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరించండి

– మోడల్‌స్కూల్ చైర్మన్ ఆకుమల్లా రమేష్‌యాదవ్

**బండిఆత్మకూరు, ఆగష్టు 12, ప్రభాతవార్తః** మండలంలోని ఏపీ మోడల్‌స్కూల్ అభివృది ్ధకి సహకరించాలని టిడిపి మండల అధ్యక్షులు నందిపాటి నరసింహారెడ్డి, పాల సుబా ్బరెడ్డి టిడిపి నాయకులను స్కూల్ చైర్మన్ ఆకుమల్లా రమేష్‌యాదవ్ కోరారు. ఈసందర ్బంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే నిధులు స్కూల్‌కు అందేవిధంగా సహకరించాలన్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల కోసం కృషిచేయాలని వారు అన్నారు. ముందుగా టిడిపి నాయకులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిఐ వెంకటరామిరెడ్డిని కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులు

**ప్యాపిలి ఆగస్టు12(ప్రభాతవార్త):** ప్యాపిలి సిఐగా బాధ్యతలను స్వీకరించిన వెంకటరామిరెడ్డిని సోమవారం సర్కిల్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాలరంగన్న, ఆరోసి.మద్దిలేటి, ఎన్.రంగన్న, తిమ్మనాగేంద్ర, శేఖర్, నాగేశ్వరరావు, గిరిప్రసాద్, శేఖర్, మహేంద్ర, చిన్న ఓబులేష్, రమేష్, సురేష్, శంకర్, నరసింహులు, కె.శంకర్, గోపాలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డికి అభినందనల వెల్లువ



**బనగానపల్లెరూరల్, ఆగస్టు12, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్ ఆవరణంలో గల బీసీ రాజారెడ్డి కార్యాలయం నందు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని స్థానిక ఎస్సీ హాస్టల్ వార్డెన్ శ్రీనివాసరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత స్థితికి వెళ్లేలా తీర్చిదిద్దాలని సూచించారు. అదే విధంగా విద్యార్థులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ సక్రమంగా అమలు చేసేలా వార్డెన్లు చూడాలని బీసీ రాజారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో శీనయ్య, సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర

**హాలహర్వి, ఆగస్టు12, ప్రభాతవార్త;** గ్రామాల అభివృద్ధికి సర్పంచులదే కీలక పాత్ర అని ఈఓపీఆర్‌డీ మల్లికార్జున అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల అభివృద్ధిపై సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను అభివృద్ధి పనుల కోసం వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను పరిష్కరించాలని ఆయన సర్పంచులను ఆదేశించారు. గ్రామాల్లో అవసరమైన చోట సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆనంద్, శివ నిరంజన్‌కుమార్, రామాంజనేయులు, హరిబాబు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## రూ.45లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభం

– రామ్‌కో సిమెంట్ పరిశ్రమ

**కొలిమిగుండ్ల, ఆగస్టు12, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం బస్‌షెల్టర్ మరియు గ్రామస్థుల కోరిక మేరకు, విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల మల్టీపర ్పస్ షెడ్‌లను రూ.45లక్షలతో నిర్మించినట్లు రామ్‌కో ప్రతినిధులు తెలిపారు. సోమవారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో రామ్‌కో సిమెంట్ సంస్థ యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు మరియు టీడీపీ నేత ఇటిక్యాల బాలిరెడ్డి, శేఖర్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామస్థులు రామ్‌కో ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శోభన్‌బాబు, రవికుమార్ మరియు రామ్‌కో ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అసంబద్ధమైన ఉపాధ్యాయుల పని సర్దుబాటు సరికాదు

– ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు

**గడివేముల, ఆగస్టు12, ప్రభాతవార్త;** శాస్త్రీయత లేని అసంబద్ధమైన ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియను వ్యతిరేకిస్తున్నామని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి మానపాటి రవి, ఆవుల మునిస్వామి తెలిపారు. సోమవారం గడివేములలో జరిగిన ఏపటీఎఫ్ సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం మండలస్థాయిలో భ్రుత్వం నిర్వహించతలపెట్టిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియను ఫ్యాప్టో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు బహిష్కరించామన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ప్రాథమిక పాఠశాలలను నాశనం చేసిన జీవో నం.117ను తక్షణమే రద్దు చేసి తన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఉన్నత పాఠశాలలో విలీనమైన 3, 4, 5 తరగతులను ప్రాథమిక పాఠశాలలో కలిపి 1 నుంచి 5 తరగతులను కొనసాగించి ప్రాథమిక పాఠశాలను రక్షించాలన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయుల పని సర్దుబాటును జీవోనంబర్ 53 ప్రకారం మండలస్థాయిలో మ్యానువల్‌గా నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. క్షేత్రస్థాయిలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేవిధంగా తక్షణమే ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల బోధనకు ఆటంకంగా ఉన్న యాప్‌లను మరియు ఆన్‌లైన్ పనులను రద్దు చేసి ఉపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్.మహబూబ్‌బాషా, ఎ.నాగన్న, జిల్లా మహిళా కార్యదర్శి యు.కవిత, గడివేముల మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.ప్రతాప్‌రెడ్డి, ఎల్.బాలస్వామి, నాయకులు బి.రాంపుల్లారెడ్డి, మల్లికార్జునయ్య, డి.శ్రీరాములు, సి.మారెన్న, ఎస్.శ్రీనివాసులు, జి.వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ ఆచారి, లక్ష్మిదేవి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించుకోండి

– తహసీల్దార్ ప్రకాష్‌బాబు

**బేతంచెర్ల, ఆగస్టు12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజావేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ ప్రకాష్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు అధికారులతో కలిసి ప్రజావేదిక కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు వారి వారి సమస్యలను లిఖిత పూర్వకంగా అధికారులకు అందజేయడం జరిగింది. వీటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయనతోపాటు డిప్యూటీ తహసీల్దార్ మధు, ఇతర సిబ్బంది ఉన్నారు.

## వైభవంగా శ్రీ ఉమామహేశ్వర్లకు పల్లకి మహోత్సవం

**బనగానపల్లెరూరల్, ఆగస్టు12, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా శ్రీ స్వామిఅమ్మవార్లకు వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీస్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు శ్రీస్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్‌బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బేతంచెర్ల, ఆగస్టు12, ప్రభాతవార్త:** పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాల ఆవరణంలో సోమవారం ఘనంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ అధ్యక్షతన నిర్వహించుకు న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎన్.రవీంద్ర నాయక్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భార్గవ్ హాజరై ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలోని బెనారస్ విద్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఆవిర్భవించిందన్నారు. నాటి నుంచి నేటి వరకు విరోచిత పోరాటాలు చేసి అనేక మంది విద్యార్థి నాయకులను బలిదానాలు చేసిందని ప్రస్తుతం దేశంలో నూతన విద్యావిధానం పేరుతో విద్యను పూర్తిగా కాషాయికరణంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సర్దార్ భగత్‌సింగ్, రాజుగురు, సుఖ్‌దేవ్ చరిత్రలను పాఠ్యంశాలుగా చేర్చాలని డిమాండ్ చేశారు. నూతన విద్యావిధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసే విధానానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్వస్తి చెప్పాలని జీవో నంబర్ 117కు వ్యతిరేకంగా పోరాటాలు చేసేందుకు విద్యార్థులు సన్నద్ధులు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రొఫెసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యారంగంలో నెలకొన్న సమస్యల పై పోరాడేందుకు విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు ముందుకు రావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దస్తగిరి, తిరుమలేష్, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శ్రీకర్, దిలీప్, భాస్కర్, ప్రదీప్, చిన్న అనిల్, ఖాజా, మహబూబ్, సురేష్, సూరజ్, మనోజ్, సుదర్శన్, మధుతేజ, రాజేష్ మరియు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## దొంగలు దొరకరు..నీళ్లు రావు..: కోనేరు



**నందవరం, ఆగష్టు 12, ప్రభాతవార్తః** విద్యుత్ మోటార్లను దొంగతనం చేసిన దొంగలు దొరకరు. రైతులకు సాగునీరు రావని టిడిపి మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మోటర్ల దొంగతనం విషయంపై ప్రస్తావిస్తు ఇటీవల నందవరం మండలంలో తుంగభద్ర నది ఒడ్డున వున్న గురురాఘవేంద్ర ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం మూడు పంప్‌హౌస్ మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు దొంగతనం అయిందని దొంగతనం చేసిన దొంగలపై పోలీస్‌స్టేషన్‌లో క్రైం నం.98, 99 మరియు 100/24 నమోదు అయ్యాయి కానీ ఇప్పటివరకు పోలీసులు ఈ దొంగతనం కేసులో దొంగలను పట్టుకోవడానికి ఎటువంటి చర్యలకు ఉపక్రమించలేదని దొంగతనం జరిగి 15 రోజులు అయినా ఇంతవరకు దొంగల అచూకి పోలీసులు పట్టలేకపోయారన్నారు. దొంగతనం కారణంగా ఐదు వేల ఎకరాలకు పైగా సాగునీరు సరఫరా అగిపోయిందని, రైతులకు గురురాఘవేంద్ర ఎత్తిపోతల మోటర్లు ఉండి వుంటే ఎంతో కొంత మంది రైతులకు ఉపయోగం ఉండేదన్నారు. తుంగభద్ర నది నిండా నీరు ఉన్నా రైతులకు చుక్క నీరు రావడం లేదు. చెరువులు, కుంటలు నిండలేదు. మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు దొంగతనం చేసి రైతులను భారీగా నష్టపరిచిన దొంగలను పోలీసులు తక్షణమే పట్టుకొని శాఖపరమైన కౌన్సిలింగ్ ఇచ్చి తీరాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టరు వెంటనే స్పందించి కొత్త మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి నష్టపోతున్న రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిచో రైతులు ఈపంట నష్టపోవాల్సి వస్తుందని దీనికి కారణం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమే అవుతుందన్నారు.

# రహదారుల మరమ్మత్తులు వెంటనే చేపట్టండి

**కర్నూలు మున్సిపల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** నగరంలో అధ్వాన్నంగా తయారైన రహదారులకు అవసరమైన మరమ్మత్తులు, డ్రైనేజి కాల్వల నిర్మాణ పనులను ప్రాధాన్యత క్రమంలో వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనరు పివి రామలింగేశ్వర్ ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. ప్రతిసోమవారం జరిగే ప్రజాఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో మౌలిక సదుపాయాల సమస్యలకు సంబంధించిన అర్జీలు అధిక సంఖ్యలో వస్తుండడంతో పైగా ప్రస్తుతం



వర్షాకాలం కావడంతో వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు కమిషనరు సూచించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 21 అర్జీలు రాగ వాటన్నింటిని జవాబుదారి తనంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను కమిషనరు అదేశించారు. ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదికలో వచ్చిన ఫిర్యాదులు కొన్ని జోహరాపురం స్మశానం నందు శానిటరీ పనులు అలాగే తుంగభద్ర వద్ద నున్న శివాలయం నుండి లోపలికి పోయేందుకు సిసి రోడ్డు నిర్మించాలని మాజీ కార్పొరేటర్ తిమోతి కోరారు. పోస్టల్ టెలికం కాలనీ ప్రధాన రహదారి వద్ద స్పీడ్‌బ్రేకర్లు నిర్మించాలని పోస్ట్ అండ్ టెలికాం స్టాఫ్ క్వార్టర్స్ రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్రామ నాయుడు, కార్యదర్శి శ్యాంనాధకరెడ్డి కోరారు. చెక్‌పోస్టు సమీపంలోని వెంకట్రాది నగర్ నందు రహదారి అధ్వాన్నంగా ఉందని మెటల్‌రోడ్డు వేయాలని స్థానికులు పరమేష్‌రెడ్డి, రమేష్‌బాబు, రవికుమార్‌లు వినతి అందించారు. ఈకార్యక్రమంలో ఎఈ షాకిర్, డిసిపి సంధ్య, ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, మేనేజరు చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మీ, టిడ్కోఅధికారి పెంచలయ్య, డిపిఓ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయానికి సహాకరించండి

**– విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్**

**వెల్దుర్తి, ఆగస్టు12, ప్రభాతవార్త :** విదు ్యత్ అంతరాయానికి అల్లుగుండు ఫీడర్ 11 కెవి కింద ఉన్న అల్లుగుండు, నార్లాపురం, బొమ్మిరెడ్డిపల్లి, మల్లెపల్లి గ్రామాల ప్రజలు సహకరించాలని మండల విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 3రోజుల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. అదేవిధంగా ఈ మూడు రోజులు రైతులకు ఇచ్చే త్రీఫేస్ కరెంట్ తెల్లవారుజామున ఉదయం 5గంటల నుంచి 10గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఇవ్వబడుతుందన్నారు. 11 కెవి లైన్ల మరమ్మత్తుల కారణంగా ఈ అంతరాయం ఏర్పడుతుందన్నారు.

# స్కీమ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికై ధర్నా

**– తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన ఏపి అంగన్‌వాడీవర్కర్స్ యూనియన్, ఏఐటియుసి నాయకులు..**

**వెల్దుర్తి, ఆగస్టు12, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా స్కీమ్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపి అంగన్‌వాడీవర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీటీచర్లు, ఆయాలతో కలిసి



సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ గత 48 సంవత్సరాలుగా తక్కువ జీతంతో గ్రామీణ, పట్టాణాల నిరుపేద, బడుగు, బలహీన వర్గాల తల్లులకు, పిల్లలకు సేవలు అందిస్తున్నా ప్రభుత్వం తమ సేవలు గుర్తించటం లేదన్నారు. 42 రోజుల సమ్మె కాలంలో గత ప్రభుత్వం ఒప్పుకున్న హామీలు, వేతనాల పెంపు, ఇతర సమస్యలను తక్షణమే నేటి ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మకు ఆమె, ఏఐటియుసి మండల అధ్యక్షులు మాధవస్వామి, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్‌తో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈదమ్మ, వరలక్ష్మీ, రేణుక, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు

# మట్టి త్రవ్వకాలపై చర్యలు తీసుకోవాలి-సిపిఐ

**వెల్దుర్తి, ఆగస్టు12, ప్రభాతవార్త :**

వెల్దుర్తి సమీపంలోని మట్టి త్రవ్వకాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం క్రిష్ణ మాట్లాడుతూ ఎర్రచెరువు నుంచి నల్లమట్టి తరలుతున్న విషయం తెలుసుకొని తాను అక్కడికి వెళ్లానని అక్కడ మట్టిని ట్రాక్టర్లలో తరలిస్తున్నారన్నారు. అనుమతులు లేకుండా ఈ తరలింపు జరుగుతుందని ఆయన ఆరోపించారు.

# వసుధ ఫౌండేషన్ సహకారంతో ఆర్థిక సహాయం

**– టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో లబ్దిదారులకు రూ.15వేలు విలువచేసే చెక్కుల పంపిణీ**

**బనగానపల్లెరూరల్, ఆగస్టు12, ప్రభాతవార్త:** వసుధ ఫౌండేషన్ సహకారంతో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో టీచర్ నాగరాజు, జోలాపురం టీడీపీ నాయకులు మండ్ల మదన్‌మోహన్‌రెడ్డి, మీరాపురం బత్తుల



భాస్కర్‌రెడ్డి, పారిశ్రామికవేత్త ముత్తుకూరు శ్రీనివాసులు చేతుల మీదుగా లబ్దిదారులకు రూ.15వేలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గల టంగుటూరి శీనయ్య కార్యాలయం నందు లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ మేరకు లబ్దిదారులు తమకు ఆరోగ్యం సరిగాలేక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో టంగుటూరి శీనయ్యను ఆశ్రయించామన్నారు. దీంతో వెంటనే స్పందించిన టంగుటూరి శీనయ్య వారి సమస్యను వసుధ ఫౌండేషన్ దృష్టికి తీసుకువెళ్లి రూ.15వేలు ఆర్థిక సహాయం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే టంగుటూరి శీనయ్య ఇలాంటి సేవ కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేపట్టాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, జోలాపురం శేఖర్, రాంబాబు, శరత్, తలారి తిరుమలయ్య, టీడీపీ బాబయ్య, గుడిపాటి రాముడు, నక్క కంబయ్య తదితరులు ఉన్నారు.

# మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులు కదంతొక్కాలి-ఏఐఎస్ఎఫ్

**– వెల్దుర్తిలో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు..**

**వెల్దుర్తి, ఆగస్టు12, ప్రభాతవార్త**

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులు కదంతొక్కాలని ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు టి.క్రిష్ణ పిలుపునిచ్చారు. పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణలో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మండల నాయకులు, సిపిఐ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన క్రిష్ణ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకై ఉద్యమించిన మొట్టమొదటి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమించాలని విద్యారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మనోహర్, శ్యాము, బాలు, పట్టణ సిపిఐ నాయకులు చిన్నమాదులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సహకారంతో గణేష్ పండుగ ఉత్సవాలను విజయవంతం చేస్తాం

**– వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా మల్లారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక**

**బనగానపల్లెరూరల్, ఆగస్టు12, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సహకారంతో గణేష్ పండుగ ఉత్సవాలను విజయవంతం చేస్తామని నూతనంగా ఎన్నుకున్న గణేష్ ఉత్సవ



కమిటీ బనగానపల్లె పట్టణ అధ్యక్షులు వై.వి.మల్లారెడ్డి సోమవారంర అన్నారు. ఈ సందర్భంగా వై.వి.మల్లారెడ్డి మాట్లాడుతూ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ఆయన సోదరుడు ఉమ్మడి జిల్లాల టెలికామ్ మాజీ అడ్వయిజర్ మెంబర్, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్యలకు గణేష్ ఉత్సవ కమిటీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని వినాయక ఉత్సవ కమిటీ ఎన్నికను ఏకగ్రీవం కావడానికి సహకరించిన ఉత్సవ కమిటీ మాజీ మెంబర్లకు మండలంలోని ప్రతి హిందు సోదరులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నమన్నారు. అదే విధంగా గణేష్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. దీనికి పెద్దలు, అధికారులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనాయకులు వంగల పరమేశ్వరరెడ్డి, సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డి, లాయర్ నాగేశ్వరరెడ్డి, టీచర్ నాగరాజు, ప్రముఖ న్యాయవాది టి.మాధవరెడ్డి, టి.ఆర్.జగన్నాథరెడ్డి, నాగముని, బింగిమల్ల సుబ్రహ్మణ్యం, కుమ్మరి సురేష్, డి.వెంకటేశ్వర గౌడ్(దేవుడు), దమ్మాల వెంకటసుబ్బయ్య, కోడి నాగేష్ బాబు, బత్తుల భాస్కర్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణభగవానుడి జీవితం మానవాళికి ఆదర్శం

**క్రిష్ణగిరి, ఆగస్టు12, ప్రభాతవార్త :** ఆదిగురువు శ్రీకృష్ణభగవానుడి జీవితం మానవజాతికి ఆదర్శం అని త్రైత సిద్ధాంత మత బోధక ప్రచారకులు డోన్ నాగార్జున అన్నారు. సోమవారం మండల పరిదిలోని మాదపురం గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గురించి వారు ప్రచారం చేశారు. శ్రీకృష్ణుడికి మాత్రమే ఊ రేగింపు చేయాలన్నారు. ప్రస్తుత మానవాళి ఎలా జీవించాలో ఆనాడే ఆయన తెలియజేశారు. 11రోజుల పాటు ఊరేగింపు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో జీవించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శివకుమార్, సుంకన్న, శ్రీరాములు, శశికళ, అజ య్ తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంవద్ద సేంద్రియ ఎరువులతో పండించిన పంటల స్టాల్ ఏర్పాటు

**పగిడ్యాల, ఆగస్టు 12, ప్రభాతవార్త**

స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రజల సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం సేంద్రియ ఎరువలతో పడించిన పంటల స్టాల్‌ను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటు చేశారు. కిచన్ గార్డన్‌లో పండించిన వివిధరకాల కూరగాయలు, ఆకుకూరలు స్టాల్‌లో పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయఅభివృద్ధి అధికారి జ్యోతికుమార్, ఎపిం శ్రీనివాసులు ప్రకృతి సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్‌ని సమాజం నుండి పారద్రోలండి

**కర్నూలు విద్య, ఆగస్టు 12, ప్రభాతవార్త:** డ్రగ్స్‌ని సమాజం నుండి పారద్రోలి విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును కాపాడుకోవాలని డా.అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటి ఇంఛార్జీ ప్రిన్సిపాల్ డా.ఎం జహనరా పిలుపునిచ్చారు. సోమవారం నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో



భాగంగా స్థానిక డా.అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటి ఎన్ఎస్ఎస్ యూనిట్ అధ్వర్యంలో డ్రగ్స్‌కు నో చెప్పండి (సే నో టు డ్రగ్స్) అని ఆమె విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిసలై తమ జీవిత లక్ష్యాలను సాధించకుండా తమ బంగారు భవితను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకుంటే తమ బంగారు భవితకు బాట వేసుకున్నట్లు అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.బి వెంకటప్ప, ఎన్ఎస్ఎస్ యూనిట్ పివో డా.సిహెచ్ పాల్ కృపాకర్, బోధన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశాన్ని "మాదక ద్రవ్యాల రహిత దేశం"గా మారుస్తామ్..





**కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** దేశాన్ని మాదక ద్రవ్యాల రహిత దేశంగా మార్చేందుకు తాము కూడ తమవంతు కృషిచేస్తామని కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. సోమవారం కేంద్ర ప్రభుత్వ విభాగం డిపార్టుమెంట్ అఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ వారి సూచనలకు అనుకూలంగా జిల్లా కలెక్టరు అదేశాల మేరకు "నషా ముక్త భారత్ అభియాన్" కార్యక్రమం ఐదవ సంవత్సరంలో అడుగిడిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ ప్రిన్సిపాల్ డా.కె చిట్టి నరసమ్మ అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డా.హరిచరణ్, డా.సాయి సుధీర్, డా.రేణుకలు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏపీజీడిఎ నుంచి ప్రొఫెసర్ డా.బ్రహ్మజీ, ఫార్మాకలజి విభాగాధిపతి ప్రొఫెసర్ డా.రాజేష్ కుమార్, ఎన్ఎస్ఎస్ విభాగం నుంచి ప్రోగ్రామ్ అఫీసర్ డా.అరుణ, డా.సోమశేఖర్, డా.ప్రవీణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించలేని డిఈఓను తొలగించండి: పిడిఎస్‌యు

**కర్నూలు విద్య, ఆగస్టు 12, ప్రభాతవార్త:** జిల్లాలో విద్యార్థుల సమస్యలు, అనేక సంఘటనలు జరిగిన జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ నామమాత్రంగా ఉంటున్నారు కానీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు ఆయనను వెంటనే



తొలగించాలని పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో చాల సంఘటనలు జరిగాయి కానీ ఆయన చీమ కుట్టినట్లు వ్యవహరిస్తున్నారు. మధవరం మండలం రచ్చుమర్రి మోడల్ స్కూల్‌లో విద్యార్థిని చనిపోతే ఆ మరణానికి కారణం ఇంతవరకు తెలియదన్నారు. అక్కడున్న హాస్టల్ వార్డన్, ప్రిన్సిపాల్‌పై ఎటువంటి చర్య తీసుకోలేదు కేవలం విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారు. అదేవిధంగా ఎమ్మిగనూరు పట్టణంలోని కెజిబివి పాఠశాలలో విద్యార్థినిలకు భోజనం సరిగా పెట్టడం లేదని విద్యార్థినిలు అందోళన చెందితే కలెక్టరు విచారణకు అదేశిస్తే విచారణకు వచ్చిన జిల్లా అధికారుల ఎదుట విద్యార్థినిలు అవేదన వ్యక్తం చేస్తే అక్కడ నిర్లక్ష్యంగా ఉన్న ప్రిన్సిపాల్‌పై 72 గంటల్లో తొలగిస్తామని చెప్పి ఇంతవరకు ఆ ప్రిన్సిపాల్‌ను తొలగించలేదన్నారు. అక్కడ ఉన్న విద్యార్థినిల పట్ల ప్రిన్సిపాల్ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. నందవరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి హెయిర్ కటింగ్ సరిగా లేదని అక్కడున్న పిఈటి విద్యార్థిని చితక్కొట్టి నెలవరకు విద్యార్థి జ్వరంతో మంచంలో పడ్డారు అక్కడ కూడ పిఈటిపై చర్యలు తీసుకోలేదన్నారు. డిఈఓ విచారణ పేరుతో, నోటీసుల పేరుతో సాటి ఉద్యోగులకు సహకరిస్తు వారిచ్చే తాయిళాలకు లోబడి పనిచేస్తు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు రాజు, వినయ్, ఇన్సాఫ్ ఆశోక్, అభి, నితిన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన ఎంపీడిఓ గోపికృష్ణ

**పాములపాడు, ఆగస్టు 12, ప్రభాతవార్త:** పాములపాడు ఎంపీడిఓగా గోపికృష్ణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికలకు ముందు అనంతపురం జిల్లాకు బదిలీపై వెళ్లిన ఎంపీడిఓ గోపికృష్ణ ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా తిరిగి



పాములపాడు మండలానికి కేటాయించడంతో విధుల్లో చేరారు. ఈమేరకు ఈఓఆర్డీ గంగాధర్, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు ఎంపీడిఓ గోపికృష్ణకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

# వార్షిక ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం

**పాములపాడు, ఆగస్టు 12, ప్రభాతవార్త:** అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతియేటా చేపట్టే వార్షిక ప్రణాళికపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డి గంగాధర్ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో సర్పంచ్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీల్లో అభివృద్ధి పనులు సజావుగా చేపట్టాలని సూచించారు. అనంతరం పివోటిలు తిప్పన్న, పుల్లయ్య, జిలానిలు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయితీల్లో సమావేశాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, 2024-25 సంవత్సరానికి వార్షిక ప్రణాళికకు సంబంధించి వివరించారు. మంగళవారం సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రంలో శిక్షణ నిర్వహిస్తామని చెపా ్పరు.





# పంటి సమస్యలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

**: ఓక్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు**

**: డాక్టర్ కె.స్రవంతి, ఓక్ దంత వైద్యశాల వైద్యులు**

**కర్నూలురూరల్ ఆగస్టు 12, ప్రభాతవార్త :** కర్నూలు మండలం, గార్గేయపురం గ్రామంలో సోమవారం ఓక్ ఒక దంత వైద్యశాల ఆధ్వర్యంలో పంటి సమస్యలపై ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు 87మందికి పంటి సమస్యలపై చికిత్స అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ కే.స్రవంతి మాట్లా



డుతూ దంత సంరక్షణపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత మద్యపానం, ధూమపానం, గుట్కాలు తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. మానవతా దృక్పథంతో తమ హాస్పిటల్ ద్వారా ఉచిత వైద్యశిబిరాలు జరుపుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు డాక్టర్ జయరాజ్ (సంఘ ప్రెసిడెంట్), రైతు కమిటీ నాయకులు అజయేలు, రఘుబాబు రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు ఆర్.ఏసేపు, త్యాగరాజు, జార్జ్ సురేష్, మోజేషు, చిన్నన్న, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ శివరాముడును టిడిపి నాయకులు సన్మానం

**పగిడ్యాల, ఆగస్టు 12, ప్రభాతవార్త :** పగిడ్యాల మండల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన యం.శివరాముడును మండల తెలుగుదేశం నాయకులు లోకానందరెడ్డి, వెంకట్రామిరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డిల సోమవారం కలిసి దుశ్శాలువాకప్పి పూలమాలువేశారు. సార్వత్రిక ఎన్నికల సంర్భంగా ఇక్కడ పనిచస్తున్న బి.భారతిని అనంతపురం జిల్లా గుత్తికి బదిలీ చేశారు. అదేవిధంగా ప్యాపిలిలో



పనిచేస్తున్న యం.శివరాముడును చిత్తూరు జిల్లా చౌడేపల్లికి బదిలీ చేశారు. ఎన్నికల అనతరం తహశీల్దార్‌ల బదిలీలో భాగంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశాలమేరకు గతంలో పనిచేసిన బి.భారతిని ప్యాపిలికి బదిలీచేయగా ప్యాపిలిలో పనిచేస్తన్న యం.శివరాముడును పగిడ్యాల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టడంతో తెలుగుదేశం నాయకులు ఆయనను కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వంగల జిన్నా రామిరెడ్డి, నరసింహారెడ్డి, పల్లె గంగన్న కుమారస్వామి, విజయ్, పాలమర్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ళలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలి

**నందికొట్కూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘీక సంక్షేమ హాస్టళ్ళలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరుతు పి.డి.ఎస్.యు. నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నియోజవర్గం ఎమ్మేల్యే గిత్తా జయసూర్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది మాట్లాడుతు సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థుల



పరిస్థితి చాల దారుణంగా ఉందని, గత 10 నెలలుగా మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయలేదని, శిథిలావస్థకు చేరుకున్న భవనాలలో హాస్టళ్ళు ఉన్నాయని, నూతన భవనాలు నిర్మించి విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోవడంలో జిల్లా ఉన్నతాధికారులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. త్వరలోనే ఆంధోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు మహబూబ్, గణేష్, జగదీష్, శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పగిడ్యాల మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణ

**పగిడ్యాల, ఆగస్టు 12, ప్రభాతవార్త :** పగిడ్యాల మండల అభివృద్ధి అధికారిగా బి.వెంకటరమణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు సార్వత్రికఎన్నిల సందర్భంగా బి.వెంకటరమణ పగిడ్యాల మండలం నుండి అనంతపురం జిల్లా శింగనమలకు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా ముదిగుబ్బ మండలం నుంచి బదిలీపై వచ్చిన కె.కవిరాజు పగిడ్యాల మండల అభివృద్ధి అధికారిగా ఫిబ్రవరి 1వతేదీన బాధ్యతలు చేపట్టారు. అయితే ఎన్నికల అనంతరం పగిడ్యాల మండల అభివృద్ధి అధికారిగా పనిచేసిన కె.కవిరాజు శుక్రవారం అనంతపురం జిల్లా ముదిగుబ్బకు బదిలీపై వెళ్లగా అనంతపురం జిల్లా శింగనమల అభివృద్ధి అధికారిగా పనిచేసి బదిలీపై వచ్చిన బి.వెంకటరమణ సోమవారం పగిడ్యాల మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈనేపథ్యంలో ఈఓఆర్డి నాగేంద్రయ్య, సూపరింటెండెంటు నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు స్వాగతం పలికి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి బి.వెంకటరమణ మాట్లాడుతూ గతంలో పనిచేసిన విధంగా అందరు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికోసం పాటుపడవలసిన బాధ్యత మన అందరిపై ఎంతైపావుందనీ మండల అభివృద్ధి అధికారి బి.వెంకటరమణ తెలిపారు.

# గ్రామపంచాయతీల విదులు బాధ్యతలపై శిక్షణా కార్యక్రమం

**పగిడ్యాల, ఆగస్టు 12, ప్రభాతవార్త :** స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం గ్రామపంచాయలీల విదులు, బాధ్యతలపై సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలనీ మండల అభివృద్ధి అధికారి బివి.రమణఅన్నారు. గ్రామపంచాతీలలో పారిశుద్ధ్యకార్యక్రమం, చెత్తనుండి సంపద సృషించడం, వీదిలైట్లు, గ్రామపంచాతీ అభివృద్ధి ప్రణాళిలక రూపొందించుకోవాలనీ పలు అంశాలపై డిపిఆర్‌సి శరత్, ప్రత్యేక శిక్షణ పొందిన పంచాయతీ కార్యదర్శులు ఉపేంద్రారెడ్డి, జావేద్‌లు గ్రామపంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి నాగేంద్రయ్య, సూపరింటెండెంట్ నాగరాజు ,లక్ష్మాపురం సర్పంచ్ సుజాత, ప్రాతకోట సర్పంచ్ పిట్టల శేషమ్మ, పాత ముచ్చుమర్రి సర్పంచ్ ఆంజనేయులు, నెహ్రూనగర్ సర్పంచ్ కూరాలకు రాజేశ్వరి, మండలంలోని ఆయాపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వాహనచోదకునికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

**వెలుగోడు, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ప్రతివాహన చోదకుడు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని వెలుగోడు ఎస్ఐ భూపాలుడు అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని వేంపెంట రహదారికి వెళ్లె మార్గం వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనచోదకుల డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలకు సంబంధించి ఆర్‌సి,



ఇన్సు రెన్స్ తదితర పత్రాలు పరిశీలించారు. పత్రాలు లేనివాహనాలకు జరిమాన విధించారు. ఈసందర్భంగా ఎస్ఐ భూపాలుడుమాట్లాడుతూ వాహనచోదకుడు రహదారి నియమాలు పాటించాలన్నారు. అంతేకాకుండా వాహనాలపై వెళ్లెటప్పుడు నెమ్మదిగా వెళ్లాలని మద్యంసేవించి వాహనాలు నడపరాదని, అతివేగంతో వాహనాలపై వెళ్లరాదని పేర్కొన్నారు. ఈయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఏఐఎస్ఎఫ్ 89వ అవిర్భావ దినోత్సవం

**నందవరం, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఏఐఎస్ఎఫ్ 89వ అవిర్భావ దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రమైన నందవరం ఇంటర్ గ్రేట్ హాస్టల్ ప్రాంగణం నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులు కూడి జెండా అవిష్కరణగావించారు. ఈసందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన అఖీల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)గా 1935 ఆగస్టు 12న ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల లోకానికి పరిచయం చేసిందన్నారు. తొలిరోజుల్లో బ్రిటీష్ సామ్రాజ్యవాదులను ఈదేశం నుంచి తరిమికొట్టె ఉద్దేశ్యంతో యువతీ యువకుల్లో దేశభక్తి మెండుగా నింపి ఆనాటి ఉద్యమాలలో సంఘానికి సంబంధించిన ఎంతో మంది యువకులు దేశం కోసం బలిదానం అయ్యారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత శాస్త్రీయ విద్యావిధానంపై నిరంతరం పోరాటాలు సాగిస్తు పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, స్కాలర్‌షిప్‌ల మంజూరు, కాస్మోటిక్ చార్జీల పెంపు మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై నిరంతరం పోరాటం చేసిందన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు భీమన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, నారాయణ, మండల నాయకులు ఖాదర్, వలీ, లక్ష్మన్న, వీరేష్, సూరి, లోకేష్, రవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**పాములపాడు, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ప్రతిసోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి స్వీకరించే సమస్యలన సత్వరమే పరిష్కరించాలని తహశీల్దార్ సుభద్రమ్మ అధికారులకు అదేశించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రుద్రవరం గ్రామానికి చెందిన రిటైర్డు హెచ్ఎం కృష్ణుడు తమ సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్ సుభద్రమ్మకు వినతిపత్రం అందించారు. రుద్రవరం గ్రామంలో తన పొలం సమస్యపై ఉన్నతాధికారుల నుంచి అదేశాలు అందినా సమస్య మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని వాపోయారు. సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని తహశీల్దార్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఓ కరుణసాగర్, ఎంఈఓ సుభాషిణి, వ్యవసాయ అధికారి ఫణీశ్వర్‌రెడ్డి, స్వచ్ఛభారత్ కో-ఆర్డినేటర్ చెంచయ్య, ఏపీఓ విమలమ్మ, ఏపిఎం అనురాధలు పాల్గొన్నారు.

# నాసిరకం రోడ్ల నిర్మాణాలను అడ్డుకున్న ప్రజలు

**- ప్రజల ఆగ్రహంతో నిల్చిన నిర్మాణాలు**
**- కాన రాని అధికారుల పర్యవేక్షణ**

**గూడూరు,ఆగష్టు 12, ప్రభాతవార్త :** దశాబ్దాలు... గడుస్తున్నా .. దశమారని గూడూరు రహదారికి గత ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణాలు నత్తనడకనగా సాగుతున్నాయి. మంజూరైన నిధులతో గత ఎన్నికల ముందు సాగిన యర్త్ పనులు కూడా నామమాత్రంగా చేపట్టి బిల్లులు రాలేదన్న కారణంతో కాంట్రాక్టర్ పనులను నిల్పి వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అదే పనులను చేపట్టేందుకు ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ గత రెండు రోజుల కిందట నిల్చి పోయిన రోడ్డు పనులను ప్రారంభించారు. ప్రస్తుతం గూడూరు నుంచి చనుగొండ్ల గ్రామం వరకు సాగుతున్న నిర్మాణాలు నాసిరకంగా సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు పనులు సాగడం లేదని, అడపదడపగా పనులను పూర్తి చేసి ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టేందుకు కాంట్రాక్టర్ పనులను నిబంధనలకు విరుద్ధంగా పనులను సాగిస్తున్నారు. గత రెండు రోజుల నుంచి చేపట్టుతున్న పనుల పర్యవేక్షణలో పంచాయితీరాజ్ అధికారుల జాడే కూడా లేక పోవడం శోచనీయం. పనులు జరిగే సమయంలో తప్పని సరిగా అధికారుల పర్యవేక్షణ ఉండాలి, అయితే ఇక్కడ అధికారులు లేకుండానే పనులు జరుగడం గమనార్హం. నాసిరకం నిర్మాణాలకు అధికారుల అండదండలు ఉండటం వల్లే రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత లోపించిందని తెలుస్తోంది. ప్రస్తుతం 3 కిలో మీటర్లు దూరం వరకు సాగిన రోడ్డు నిర్మాణాలకు ఈ మార్గన వెళ్లే వాహనాలకు ఎదురుగా వచ్చే మరో వాహనం తప్పని సరిగా రోడ్డు దిగాల్సిందే. రోడ్డు వెడల్పును తగ్గించడం,రోడ్డుకు ఉపయోగించే నాసిరకం కంకర,హాట్ మిక్సింగ్ వాడటంలో కూడా నాసిరకం ఏర్పడిందని, ఇలాంటి రోడ్డు నిర్మాణాల వల్ల వల్లే వాహన దారులకుఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఏర్పాడ్డాయని తెలిసింది.

**రోడ్డు నిర్మాణాలను అడ్డుకున్న చనుగొండ్ల ప్రజలు :** కోడుమూరు నుంచి గూడూరు వరకు జరిగే రోడ్డు నిర్మాణాలు నాసిరకంగా సాగుతున్నాయని చనుగొండ్ల గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. దీంతో అక్కడి కాంట్రాక్టర్ వెంటనే పనులను నిల్పి వేయించారు. నిధులను రాబట్టుందుకునేందుకు కాంట్రాక్టర్ పనులను వేగ వంతం చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి రోడ్డు నిర్మాణాలు మూడు నాళ్ల ముచ్చటగా మారుతాయని, మళ్లీ రోడ్డు దెబ్బతినడం సర్వసాధరణంగా మారే అవకాశాలు ఉన్నాయని, అందుకే ఈ నిర్మాణాలపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు పనులను చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.





# ముదిరిపాకాన పడిన ఎస్సీల స్మశానస్థల వివాదం

**: రోడ్డెక్కిన దళితులు- ట్రాఫిక్‌కు అంతరాయం**

**జూపాడుబంగ్లా, ఆగస్టు 12 ప్రభాతవార్త**

జూపాడుబంగ్లా మండలంలోని 80 బన్నూరు గ్రామంలో ఎస్సీల స్మశాన స్థల వివాదం రోజురోజుకు ముదిరి పాకానపడుతుంది. గతంలో దళితులకు సర్వే నెంబరు 395 ఎ లో 80 సెంట్ల స్థలం స్మశానానికి కేటాయించారు. జాతీయ రహదారి 340సి నిర్మాణంలో 62 సెంట్ల స్థలం పోయింది. గత వైసిపి ప్రభుత్వ హాయంలో ఎస్సీకాలనీ సమీపంలోని సర్వే నెంబర్ 126 ఎ 2.25 ఎకరాలు స్మశానికి స్థలం కేటాయించే ప్రయత్నం చేశారు. ఈ సర్వే నెంబరులో కొంత మంది రైతులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వడంతో వివాదం చెలరేగింది. మూడు నెలల క్రితం ఆ స్థలంలో గ్రామానికి చెందిన మిద్దె మనోహర్ శవాన్ని అక్కడ పూడ్చడంతో ఆగ్రహించిన రైతులు కోర్టును ఆశ్రయించడంతో కోర్టు స్టే మంజూరు చేసింది. దీంతో దళితులకు స్మశాన స్థల సమస్య జఠిళమైంది. జాతీయ రహదారి నిర్మాణంలో పోగా మిగిలిన 18 సెంట్ల స్థలంలో శవాలను పూడ్చేందుకు ఇబ్బంది కలుగడంతోపాటు గుంతల్లో నీళ్ల వస్తుండడంతో స్మశాన స్థలం మరో చోట కేటాయించాలని అధికారులకు విన్నవించుకున్నారు. దీంతో 126 సర్వే నెంబరులో కోర్టుస్టే ఇచ్చిన స్థలం పోను మిగిలిన 36 సెంట్ల స్థలాన్ని మహిళా రైతు స్మశానానికి ఇస్తామనడంతో అధికారులు ఆ స్థలాన్ని సర్వే చేయించారు. అయితే ఆ స్థలానికి హద్దులు ఏర్పాటు చేయకుండా వెళ్లడంతో దళితులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన సౌందరాజు అనారోగ్యంతో సోమవారం మ ృతి చెందాడు. దీంతో స్మశాన స్థలంలో కోసం దళితులు రోడ్డెక్కి ధర్నా చేయడంతో రెండు గంటల పాటు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు ,వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురైయారు. తహాశీల్దార్ చంద్రశేఖర నాయక్ కలుగజేసుకుని స్మశాన స్థల సమస్య పరిష్కరించేందుకు నెల రోజులు సమయం ఇవ్వాలని కోరడంతో వారు అందుకు అంగీకరించడంతో సమస్య సద్దు మణిగింది. ఎస్ఐ లక్ష్మీనారాణ చొరవతో జాతీయ రహదారి పక్కన ఉన్న స్మశాన స్థలంలో జెసిబితో ముళ్ల పొదలు తొలగించి, శవాన్ని పూడ్చేందుకు గుంత తీయించారు. దీంతో మ ృతి చెందిన సౌందరాజు శవానికి ఖననం చేశారు.



# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, ఆగస్టు 12, ప్రభాతవార్త :**
మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండే విధంగా వారికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖినషా ముక్త్ భారత్ అభియాన్‌ఖి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, డిఆర్‌ఓ కె.మధుసూదన్ రావు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు వీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఖినశా ముక్త్ భారత్ అభియాన్‌ఖి (ఎన్ఎంబిఎ) కార్యక్రమాన్ని విక్షిత్ భారత్ కా మంత్ర, భారత్ హో నషే సే స్వతంత్ర అనే థీమ్ తో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభించి ఈ నెల 15వ తేది నాటికి నాలుగేళ్ల పూర్తి అవుతుందన్నారు. మాదకద్రవ్యాల వల్ల ఆరోగ్యం, మానసిక ప్రశాంత కోల్పోవడంతో పాటు కుటుంబాలు ఇబ్బంది పడే అవకాశం ఉంటుందన్నారు. దేశంలో యువశక్తి ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి యువత మత్తుకు బానిస కాకూడదన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ బాబూ ప్రసాద్, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి హత్య

**నంద్యాల, అగస్టు 12,ప్రభాతవార్తప్రతినిధి**



నియోజక వర్గకేంద్రమైన పాణ్యంలో గుర్తు తెలియని వ్యక్తి హత్యకు గురి అయినట్లు పోలీసులు గుర్తించారు సోమవారము ఉదయం గ్రామ సమీపములోగుర్తు హత్యకు గురి అయినట్టు పోలీసులు కనుగొన్నారు. ఇతని ఒంటిపై మరియు గొంతు బాగంలో చాలా తీవ్రమైన గాయలు ఉన్నాయి. హత్య జరిగిన ప్రదేశంలో మోబైల పోన్‌ను గురి ్తంచడము జరిగింది.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తహాశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ప్రియదర్శిని

**నంద్యాల టెక్కె, 12 ఆగష్టు, ప్రభాతవార్త:**



నంద్యాల తహాశీల్దారుగా ప్రియదర్శిని సోమవారం బాధ్య తలు స్వీకరించారు. ఎన్నికల విధుల్లో భాగంగా నంద్యాలకు బదిలీపై వచ్చిన చంద్రశేఖర్‌రెడ్డి గత నెలలో బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో తహాశీల్దారుగా ప్రియదర్శిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తహాశీల్దారు ప్రియదర్శిని గతంలో నంద్యాల ఆర్డీఓ కార్యాలయంలో ఏఓగా విధులు నిర్వహించారు. తహాశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన ప్రియదర్శిని సిబ్బంది, పలువురు కలిసి అభినందనలు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తాను బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తనను నేరుగా సంప్రదించ వచ్చని, సమస్యలకు సంబంధించి విచారణ జరిపి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహాశీల్దారు తెలిపారు.

# హర్ ఘర్ తిరంగా సక్సెస్ చేయండి

**- జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా**

**కర్నూలు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** జిల్లాలలో హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హర్ ఘర్ తీరంగ్ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో తీరంగ్ కాన్వాస్ మీద జిల్లా కలెక్టరు మరియు ఇతర జిల్లా అధికారులు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 9వ తారీకు నుండి 15వ తారీఖు వరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం లో జిల్లా అధికారులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని జిల్లాలలోని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని విద్యాసంస్థల్లో హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరు వారి ఇంటి పైన తిరంగ్ జెండాను ఎగర వేసుకోవాలన్నారు. జెండాను ఎగరవేసిన అనంతరం ఫోటో దిగి ఆ ఫోటోను వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేసి సర్టిఫికెట్ కూడా పొందవచ్చునని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం అధికారి విజయ, సెట్కూర్ సీఈఓ రమణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# నిర్లక్ష్యం వద్దు ప్రజలకు మెరుగైన వైద్యం అంధించండి -ఎమ్మెల్యే

**నందికొట్కూరు,ఆగష్టు 12,ప్రభాతవార్త:**



నిర్లక్ష్యం వద్దు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అంధించాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్ డా.రాంబాబు అధ్యక్షతన జరిగిన హాస్పటల్ అభివృద్ధి కమిటీ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అందరు సమయపాలన పాటించాలని, ప్రభుత్వ వైద్యశాలలోనే కాన్పులు జరిగేలా ఆశా వర్కర్లకు సూచించాలని ఇందుకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న జిల్లా వైదాధికారి దృష్టికి తీసుకెళుతానన్నారు. వైద్యులు సరిగా ఉండడంలేదని, డాక్టర్ రాసిన మందులు పూర్తిస్థాయిలో ఇవ్వడంలేదని, ప్రైవేట్ వైద్యశాలకు వెళ్ళమని సూచిస్తున్నారని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తు అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు సరిగా లేనందున చికిత్స కోసం వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం 30 పడకలు ఉన్న ఆస్పత్రిని 50 పడకలుగా మార్చాలని, మంచి నీటి వసతి, పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. హాస్పటల్ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాకారం ఉంటుందని మేము పాలకులం కాదు సేవకులమని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చెప్పిన మాటను ఆచరిస్తామని ఆయన తెలిపారు. అనంతరం చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శోభారాణి, కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలం రిజర్వయర్ నుండి 16 రోజులపాటు సాగిన నీటివిడుదల

**: శ్రీశైలం డ్యాం క్రస్ట్‌గేట్లు మూసివేత**



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగష్టు12,ప్రభాతవార్త :** శ్రీశైలం జలాశయంకు వచ్చిచేరే వరద నీరు తగ్గిపోయింది.ఈక్రమంలోనే శ్రీశైలం డ్యాం గరిష్టస్థాయి నీటినిల్వలను నిలకడగా ఉంచుతూ జలశయం క్రస్ట్‌గేట్లను ఇంజనీర్లు సోమవారంనాడు సాయంత్రంకు మూసివేసారు.ఎగువన ఉన్నా జూరాల క్రస్ట్‌గేట్లు కూడా అదికారుల మూసివేయడంతో శ్రీశైలంకు నీటిప్రవాహం తగ్గుముఖం పట్టింది.శ్రీశైలం డ్యాం క్రస్ట్‌గేట్లను గత జులై నెల 28వ తేదిన తేరచి జలశయం ఇంజనీర్లు దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేసారు.శ్రీశైలం రిజర్వయర్‌కు వరదనీరు పోటేత్తుతుండడంతో క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచుకుంటూ,తగి ్గంచుకుంటూ రమారమి 16 రోజులపాటు దిగువ నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేయడం జరిగింది.డ్యాంకు నీటి ప్రవాహ వేగం తగ్గడంతో సోమవారంనాడు క్రస్ట్‌గేట్లను పూర్తిగా మూసివేశారు.సోమవారం సాయంత్రం 5గంటల సమయానికి 881.20 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 194.3096 టియంసిలుగా నమొదు అయింది.ఎగువ జూరాల నుండి స్పిల్‌వే, విధ్యుత్ ఉత్పత్తి నుండి కూడా ఎటువంటి నీటి విడుదల జరుగలేదు.సుంకేసుల నుండి 77,598 క్యూసెక్కు నీరు మాత్రమే వచ్చిచేరుతుంది.కుడిగట్టు విధ్యుత్ కే ంద్రంలో ఉత్పత్తి అనంతరం 30,671 క్యూసెక్కుల నీరు,ఎడమగట్టు విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 37,540 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయడం జరుగుతుంది.శ్రీశైలం రెండు జలవిధ్యుత్ కే ంద్రాల్లో పూర్తి స్థాయిలో ఉత్పత్తిని జేన్‌కో అధికారులు కొనసాగిస్తున్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**కొత్తపల్లి, ఆగష్టు 12, ప్రభాతవార్త:** వేప చెట్టుకు ఉరివేసుకొని ఓ వ్యకి ్త ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం మండల కేంద్రం కొత్తపల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామానికి చెందిన గూడెం స్వాములుకు ఆత్మకూరుకు చెందిన విజయమ్మకు 15 సంవత ్సరాల క్రితం పెళ్లి అయింది. స్వాములు డ్రైవర్‌గా జీవనం కొనసాగించేవాడు. ఈక్రమంలో మద్యానికి బానిస అయ్యాడు. మద్యం సేవించినప్పుడు తరుచూ భార్యతో గొడవ పడేవాడు. ఈక్రమంలో భార్య కర్నూలులోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పనిచేసేందుకు తీసుకెళ్లింది. సోమవారం అక్కడి నుంచి పిల్లలను చూసేందుకు వెలుతున్నానని చెప్పి వచ్చాడని తెలిపారు. నందికోట్కూరులో చదవుతున్న పిల్లలను చూసి అక్కడి నుంచి గ్రామానికి వచ్చి అక్కడ మద్యం సేవించాడు. మద్యం మత్తులో గ్రామంలోని ఎస్సీకాలనీలో నాగరాజు ఇంటి వద్ద ఉన్న వేపచెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారని చెప్పారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతునికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. భార్య విజయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున ్నట్లు హెడ్‌కానిస్టేబుల్ శేషారం సింగ్ వెల్లడించారు.

# మహిళ పై కత్తితో దాడి

**- కేసు నమోదు**



**కొలిమిగుండ్ల, ఆగస్టు12, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలో లక్ష్మినగర్‌లో నివాసముంటున్న సరస్వతి అనే మహిళ పై కత్తితో దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసినటు ్ల కొలిమిగుండ్ల ఏఎస్ఐ గోవింద నాయక్ సోమవారం వెల్లడించారు. ఏఎస్ఐ తెలిపిన వివరాల మేరకు సరస్వతి భర్త కంబగిరి స్వామి పై తన బామర్ధి చిన్న కాంతన్న గొడవ పై దాడి చేయబోయారన్నారు. అడ్డుగా వెళ్లిన తన పై చిన్న కాంతన్న కత్తితో దాడి చేశాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

# మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**-నగర పాలక కమిషర్ పివి రామలింగేశ్వర్**



**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 12, ప్రభాతవార్త:** యువతను మత్తుకు బానిస చేసి అందమైన జీవితాలను నాశనం చేసే మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం, పోలీసులు చేస్తున్న పోరాటంలో ప్రతిఒక్కరు భాగస్వాములపై పోరాడుతామని నగర పాలక కమిషనర్ పివి రామలింగేశ్వర్ పిలుపునిచ్చారు. సోమవారం అంతర్జాతీయ యువజన దినోత ్సవం సందర్భంగా కేంద్రసామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ చేపట్టిన "నశా విముక్త భారత్ అభియాన్ (ఎన్ఎంబిఏ) కార్యక్రమంలో భాగంగా నగర పాలక కార్యాలయంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకపోరాటంలో భాగస్వాములు అవుదామని ఉద్యోగులు, సిబ్బంది కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువశక్తి ఎంతో కీలకమని అలాంటి యువత మత్తుకు చిత్తు కాకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ నాశ విముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు, యువత డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాల రొంపిలో దిగితే ఆరోగ్యాన్ని మానసిక ప్రశాంతతను నాశనం చేస్తాయని కుటుంబాలు రోడ్డునపడుతాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిఒక్కరు పోరాడి యువతను రక్షించుకుందామని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో మేనేజరు చిన్నరాముడు, సూపరింటెండెంట్ ప్రసాద్ గౌడ్, మంజూర్ బాష, ఆర్ఓ జునైద్,ఆర్ఐలు జిఎం శ్రీకాంత్, సాధిక్, సిబ్బంది రవి, ఇంతియాజ్ తదిరతులు పాల్గొన్నారు.

# బాద్యతలు చేపట్టిన తమశీలుదారు ప్రవీణ్‌కుమారరెడ్డి

**కోవెలకుంట్ల, అగస్టు 12,ప్రభాతవార్త**

మండల తహాశీలుదారుగా ప్రవీణ్‌కుమారరెడ్డి సోమవారము బాద్యతలు చేపట్టారు.ఎన్నికల సమయంలో ఇక ్కడకు వచ్చిన తహాశీలుదారు వారి సొంత జిల్లాకు వెల్లడము బనగానపల్లె పని చేస్తున్న ప్రవీణ్‌కుమారెడ్డి పదోన్నతిపై కోవెలకుంట్ల రావడము జరిగింది.అందులో బాగంగా సోమవారము బాద్యతలు చేపట్టారు.



# శ్రీశైలం రిజర్వాయర్‌లో గల్లంతైన మత్స్యకారుడు శేషన్న శవం లభ్యం

**: పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ అసుపత్రికి తరలింపు**
**: కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన ఎస్ఐ**



**పగిడ్యాల, ఆగస్టు 12,ప్రభాతవార్త**
పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామ సమీపంలో ఉన్న శ్రీశైలం రిజర్వాయర్‌లోకి చేపలాటకు వెళ్లిననేపథ్యంలో ఈదురు గాలులు విపరీతంగా వీయడంతో శ్రీశైలం రిజర్వాయర్‌లో ఆదివారం ఉదయం గల్లంతైన మత్స్యకారుడు బండారు శేషన్న మృతదేహం సోమవారం 10.32 నిముషాలకు లభ్యమైంది. ఆదివారంముచ్చుమర్రి ఎస్ఐ గంగయ్య పోలీస్ సిబ్బంది, స్థానిక మత్స్యకారుల సహకారంతో రెండు దఫాలుగా ఇంజన్ బోటుతో గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకి తెలియలేదు. సోమవారం ఉదయం ముచ్చుమర్రి ఎస్ఐ గంగయ్య ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టినా ఫలితంలేకపోయింది. గ్రామస్తుల ఆధ్వర్యంలో ఇంజన్ బోట్ల సహాయంతో ముమ్మరంగా గల్లంతైన ప్రాంతంలో బండారు శేషన్న మృతదేహం కోసం గాలిస్తున్న నేథ్యంలో పుట్టి మునిగిన చోటు నుండి తుమ్మ చెట్లకు 40అడగుల దూరం మృతదేహం లభ్యంకావడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. శేషన్న భార్య శేషమ్మను కూతురు శేషమ్మ, కృష్ణవేణి, కుమారుడు హేమాంబరుడును పలువురు ఒదార్చారు. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముచ్చుమర్రి ఎస్ఐ గంగయ్య కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం బండారు శేషన్న మృతదేహం నెహ్రూనగర్‌కు తరలించి కుటుంబసభ్యులు బందు మిత్రులు దహన సంస్కారాలు చేశారు. చేపలవేటాడుతూ జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న మత్స్యకారుడుబండారు శేషన్న ప్రమదవశాత్తు మృతి చెందాడు కావున కుటుంబసభ్యులు ఆర్థిక పరిస్థితితులను పరిగణంలోకి తీసుకుని ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం చేసి మృతి చెందిన మత్స్యకారుడు కుటుంబాన్ని ఆదుకోవాలసిన అవసరం ఎంతైనావుందనీ స్థానికులు కోరారు.

# వార్త కు స్పందించిన పశువైద్యాధికారులు

**- ఐరన్‌బండలో గొర్రెలను పరిక్షీస్తున్న పశువైధ్యాధికారులు**
**- గొర్రెల యజమానులకు వ్యాధులపై సూచనలు ఇస్తున్న పశువైధ్యాధికారులు**

**గోనెగండ్ల ఆగస్టు 12 ప్రభాతవార్త**

గోనెగండ్ల మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామంలో గత రెండు రోజులుగా మూగజీవాలకు అంటురోగాలు ప్రభలుతున్నాయి.కొప్పు శివకు చెందిన గొర్రెలు మృతి చెందుతున్నాయి.అంటువ్యాధుల వల్ల మృతి చెందుతున్నాయిని ఆదివారం వార్త దినపత్రికలో ప్రచురించారు. వార్తకు స్పందించిన పశువైద్యాధికారులు సోమవారం ఐరన్‌బండ గ్రామానికి చెందిన కొప్పు శివ గొర్రెలను పశువైధ్యాధికారులు డా.మహమ్మద్‌ఆలీ,రవిబాబు పరిశీలించారు.ఈ సదర్భంగా పశువైద్యులు మహమ్మద్ ఆలీ,రవిబాబు మాట్లాడుతూ వ్యాధికి గురైన గొర్రెలను పరిశీలించారు.అంటువ్యాధులు రాకుండ ఉండేందుకు గాను తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అలాగే ఏ వ్యాధికి ఏ మందులు వాడాలని గొర్రెల యజమానులకు తెలిపారు.గొర్రెల మృతిని నివరించేందుకు మందులను ఇచ్చి,వ్యాధి సోకిన గొర్రెల రక్త,మూత్ర,మాల నామునాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారని తెలిపారు. అలాగే గొర్రెల యజమానులు గొర్రెలకు వ్యాధులు వచ్చినప్పుడు పశువైధ్యాధికారులను సంప్రదించాలని కోరారు.



# బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి అందరు నడుంబిగించాలి

**నంద్యాల, హస్పటల్, అగస్టు 12, ప్రభాతవార్త**

జిల్లా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి అందురు నడుంబిగించాలని 1-19సంవత్సరాల లోపు పిల్లందరికి అల్బెండజోల్ టాబెట్స్‌ను నమిలి మింగించే సంబందిత ఉపాద్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదేశించారు. సోమవారము కలెక్టరేట్ సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిస్కార వేదికలో బాగంగా జాతీయ నులిపు రుగుల నిర్మూలనపై జిల్లా సమన్వయ కమిటి సమావేశములో నులిపురుగుల నియంత్రణ గోడ పత్రికను కలెక్టరు అవిస్కరించారు. ఈసందర్భ ముగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నులిపురుగుల కారణంగా విద్యార్థులు రకత్హీఈనతకు గురుయ్యే ప్రమాదాన్ని నివారించేందుకు 1-19 సంవత్సరాల లోపు పిల్లందరిరే అల్బెండజోల టాబ్లెట్స్‌ను మింగించేందుకు ఉపాద్యాయులు ఐసిడియస్ సిబ్బంది సంక్షేమవసతి గృహాల అదికారులు మున్సపల కమీషనర్లు యంపిడిఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదేశించారు.జిల్లా 429268మంది పిల్లలు ఉన్నట్లు గుర్తించారని ఈనెల 20 వతేదిన అల్‌బెండ్ జోల్ 400మీగ్రాము మాత్రలన మద్యహ్నాము బోజనము తరువాత నమిలి మింగించేలా చర్యలు తీసుకోవాలని తీసుకోవాలన్నారు.అలాగే బాలకార్మికుల నిర్మూలనకు కృషి చేయాలని కోరారు.

